News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in
CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక
Website cknewstv.in
సంపుటి : 02 | సంచిక :199 | ఖమ్మం | బుధవారం , సెప్టెంబర్ 4, 2024 | CK NEWS | పేజీలు : 08
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# కబ్జాల వల్లే ఖమ్మం మునిగింది

### మహబూబాబాద్ వరదలకూ అదే కారణం
### చెరువుల ఆక్రమణలపై.. రాష్ట్రవ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్
### హైడ్రా తరహా వ్యవస్థలను కలెక్టర్లు ఏర్పాటు చేసుకోవాలి
### వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని ప్రధానికి లేఖ రాశాం
### భాజపా 50 శాతం పరిహారం తెస్తే మృతులకు రూ.50 లక్షలు ఇస్తాం
### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



"ఖమ్మం నగరంలో మున్నేరు వరదలకు ఆక్రమణలే కారణం. గతంలో అనేక గొలుసుకట్టు చెరువులు ఉండేవి. అన్నీ క్రమంగా ఆక్రమణలకు గురయ్యాయి. వరద నీరు ప్రవహించే పరిస్థితి లేకుండా పోయింది. అందుకే ఎన్నడూ లేనివిధంగా వరదలు ముంచెత్తాయి. మహబూబాబాద్‌లో చాలా చెరువులు ఆక్రమణలకు గురయ్యాయని స్థానిక ఎమ్మెల్యే చెప్పారు. వరంగల్‌లోనూ ఇదే పరిస్థితి ఉంది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జిల్లాల్లో ఎక్కడైనా చెరువులు, నాలాలను ఆక్రమించుకుంటే వాటి జాబితాను సిద్ధం చేయాలని.. కోర్టుల్లో ఏమైనా పెండింగ్ కేసులుంటే వాటిని పరిష్కరించుకోవడానికి ప్రత్యేకంగా న్యాయవాదులను నియమించుకోవాలని అన్ని జిల్లాల

వివరాలు 2లో..



## ధ్వంసమైన ఇళ్లు.. 'నిరాశ నిండిన కళ్లు'

### ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలను కకావికలం చేసిన వరదలు
### నివాసాలు బురదమయమై.. పొలాలు రాళ్లపాలై.. దయనీయ పరిస్థితులు

ఒక తల్లి.. బురదలో తన పిల్లల దుస్తులను వెతుకుతోంది... పిల్లాడు... పాల కోసం గుక్కపట్టి ఏడుస్తున్నాడు... మహిళ తలుపులు లేని ఇంటిని చూస్తూ తల్లడిల్లుతోంది... ఇంటి పెద్ద.. తడిసిన బియ్యాన్ని నడిబజార్లో రాశిగా పోస్తున్నాడు... అవ్వ.. తన గూడును బాగుచేసే దిక్కు లేక అల్లాడుతోంది... విద్యార్థిని... తన పుస్తకాలు, ల్యాపీ కనిపించక ఏడుస్తోంది... అన్నదాత మునిగిన పంటను కాపాడుకునేందుకు తండ్లాడుతున్నాడు... డ్రైవర్... బురదలో కూరుకున్న ఆటోను చూసి కన్నీరు పెడుతున్నాడు... ఉద్యోగి... తన సర్వీసు పుస్తకం కొట్టుకుపోయిందని వాపోతున్నాడు.. ఖమ్మం నగరం, సూర్యాపేట, మహబూబాబాద్ ప్రాంతాలపై అనూహ్యంగా విరుచుపడిన భారీ వర్షం అన్ని వర్గాలను అతలాకుతలం చేసింది. అన్నం పుట్టని దుస్థితిని తెచ్చిపెట్టింది. వరద బాధిత ప్రాంతాలైన ఖమ్మం, ఉమ్మడి నల్గొండ జిల్లాల్లోని పలుప్రాంతాలను 'ఈనాడు ప్రతినిధులు'

వివరాలు 2లో..



## జేసీబీపై 22 కిలోమీటర్లు

- నాలుగున్నర గంటలపాటు ముంపు ప్రాంతాల్లో చంద్రబాబు పర్యటన
- నడుంలోతు నీళ్లలోనూ నడుస్తూ ప్రతి ఒక్కరికీ భరోసా
- బాధితుల సమస్యలు తెలుసుకుని అధికారులకు ఆదేశాలు
- శివారు ప్రాంతాల వారికి ఆహారం చేర్చకపోవడంపై సీఎం ఆగ్రహం
- హెలికాప్టర్లు, డ్రోన్ల ద్వారా ఆహారం అందించాలని స్పష్టీకరణ

ముఖ్య మంత్రి చంద్రబాబు వయసు 74... కానీ పాతికేళ్ల కుర్రాణ్ని మించిన చురుకుదనం. ప్రజలు సమస్యల్లో ఉన్నారంటే చాలు ఆయన ఆలోచన పాదరసంలా కదులుతుంది. సంక్షోభం వచ్చిన ప్రతిసారీ శ్రామికుడిగా మారతారు. ప్రజలకు సాయమందించడానికి సర్వశక్తులూ ఒడ్డుతారు. అప్పట్లో విశాఖను చుట్టుముట్టిన హుద్‌హుద్ తుపాను నుంచి

వివరాలు 2లో..




- ముమ్మరంగా సహాయ కార్యక్రమాలు
- సీఎం చంద్రబాబు, మంత్రుల పర్యవేక్షణ
- పునరావాస శిబిరాలకు వేల మంది ఇళ్లు ఖాళీ చేసి, ఊళ్లకు పయనం
- బుడమేరు ఉద్ధృతి తగ్గినా వీడని వరద

విజయవాడ నగరం మూడో రోజూ ముంపులోనే ఉంది. వరద తీవ్రత తగ్గినా, కాలనీలు నీట మునిగే ఉన్నాయి. నిర్వాసితులు విద్యుత్తు, మంచినీరు లేక ఇబ్బంది పడుతున్నారు. వారికి సహాయ, పునరావాస కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, అధికారులు మంగళవారం సహాయక చర్యలను పర్యవేక్షించారు. ప్రభుత్వం, ఎన్జీవోలు, దాతలు ఉదారత చాటుకుంటున్నా, బాధితుల్లో చివరి వారికి చేరడం లేదు. మంగళవారం చాలా కుటుంబాలు ఇళ్లు ఖాళీ చేసి పునరావాస కేంద్రాలకు తరలిపోయాయి. దాదాపు 75 వేల మంది వివిధ కేంద్రాల్లో ఆశ్రయం పొందారు. సాయంత్రానికి చాలా మంది ఖాళీ చేసి,

వివరాలు 2లో..

## మరో రెండింటిపైనా విజి'లెన్స్'

### అమరవీరుల స్తూపం, నిజామాబాద్ రోడ్ల పనులపై కూడా విచారణ!!
### ఇప్పటికే వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి దస్త్రాలు స్వాధీనం
### ఆర్అండ్‌బీలో కలవరం



రాష్ట్ర రహదారులు, భవనాల శాఖలో విజిలెన్స్ విచారణలు కలకలం రేపుతున్నాయి. వరంగల్‌లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ వ్యయం పెంపుదలపై విజిలెన్స్ అధికారులు దస్త్రాలు స్వాధీనం చేసుకున్నారు. మరో రెండు అంశాలపై కూడా ఎప్పుడైనా విచారణ మొదలవుతుందన్న ప్రచారం సాగుతోంది. వరంగల్‌లో 24 అంతస్తుల్లో సుమారు 21 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణం చేపట్టారు.

వివరాలు 2లో..

### విజయవాడలో
## వరద ఉద్ధృతి తగ్గుతోంది



- విజయవాడలో క్రమంగా సాధారణ పరిస్థితులు
- 8.5 లక్షల ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశామన్న మంత్రి నారాయణ
- విజయవాడలో కాలువల్లో పూడిక పేరుకుపోయిందని వెల్లడి
- రేపటి నుంచే పూడిక తొలగిస్తామని స్పష్టీకరణ

వివరాలు 2లో..

## ఖమ్మంలో ఉద్రిక్తత.. హరీశ్ రావు కారుపై రాళ్ల దాడి



ఖమ్మం జిల్లా బీకే నగర్ లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన హరీశ్ రావు కారుపై రాళ్ల దాడి చేశారు స్థానికులు. దాడి సమయంలో హరీశ్ వెంట మాజీ మంత్రులు సబిత, జగదీష్ రెడ్డి, పువ్వాడ, మాజీఎంపీ నామానాగేశ్వర్ రావు కారులోనే ఉన్నారు. రంగంలోకి దిగిన పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. వరద ప్రాంతాల్లో పర్యటించారు హరీశ్ రావు. ఈ సందర్భంగా

వివరాలు 2లో..

## తెలంగాణలో కొత్త విద్యా కమిషన్.. ఉత్తర్వులు జారీ



- విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు
- ప్రీ ప్రైమరీ నుంచి ఉన్నత విద్య వరకు సమగ్ర పాలసీ తయారీకి కమిషన్ ఏర్పాటు
- చైర్మన్, ముగ్గురు సభ్యులతో విద్యా కమిషన్ ఏర్పాటు
- త్వరలో వీరిని నియమించనున్నట్లు వెల్లడి

రాష్ట్ర విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చైర్మన్, ముగ్గురు సభ్యులతో ప్రభుత్వం విద్యా కమిషన్‌ను

వివరాలు 2లో..

## వారం రోజుల్లో 'గాంధీ'లో ఐవీఎఫ్



వివరాలు 2లో..

- ఆస్పత్రిలో వైద్యుల కొరత లేదు
- కాంట్రాక్ట్ పద్ధతిన డాక్టర్లను తీసుకుంటున్నం
- నేను దొరను కాదు.. ఈ ఆస్పత్రిలో పుట్టిన దళిత బిడ్డను
- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర

## ఇద్దరు కుమార్తెలున్న జగన్... హీరోయిన్ జెత్వానీ గురించి ఎందుకు ఆలోచించలేదు



- జెత్వానీని కట్టడి చేసేందుకు జగన్, జిందాల్ ప్లాన్ చేశారన్న షర్మిల
- జగన్ కు తెలియకుండానే ఐఏఎస్ లు, ఐపీఎస్ లు వ్యవహరిస్తారా? అని ప్రశ్న
- జెత్వానీ కోసం పోరాడేందుకు సిద్ధమని వ్యాఖ్య

వివరాలు 2లో..

# కబ్జాల వల్లే ఖమ్మం మునిగింది

- మొదటి పేజి తరువాయి

కలెక్టర్లకు ఆదేశాలిచ్చారు. రాష్ట్రమంతటా చెరువుల ఆక్రమణలపై స్పెషల్ డ్రైవ్ చేపడతామని సీఎం వెల్లడించారు. ఆయన మంగళవారం ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో పర్యటించారు. మహబూబాబాద్ జిల్లాలో మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం సమీపంలో ఆకేరు వాగు వరద తాకిడికి కొట్టుకుపోయిన జాతీయ రహదారిని పరిశీలించారు. వరదలతో సర్వం కోల్పోయిన సీతారాం తండా ప్రజలను పరామర్శించి.. ధైర్యం చెప్పారు. మహబూబాబాద్ కలెక్టరేట్‌లో జిల్లా ఉన్నతాధికారులతో వరద నష్టాలపై సమీక్షించారు. ఖమ్మంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసంలో పాత్రికేయులతో చిట్‌చాట్ నిర్వహించారు.

### మరో వారం రోజులు పునరావాస చర్యలు

"ప్రకృతి పగబట్టినట్లుగా పేదలను బలితీసుకుంది. 42.3 సెం.మీ. వర్షపాతం నమోదైంది. 16 మంది చనిపోవటం అత్యంత బాధాకరం. ప్రభుత్వ ముందుచూపు, అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పనిచేయడం వల్ల ప్రాణనష్టం తగ్గింది. మరో వారం రోజులపాటు వరద పునరావాస చర్యలు ముమ్మరంగా చేపట్టాలని అన్ని జిల్లాల్లో యంత్రాంగాన్ని ఆదేశించాం. ప్రధానంగా పారిశుద్ధ్యం, విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ, వైద్య శిబిరాల ఏర్పాటును యుద్ధప్రాతిపదికన చేపట్టాలని సూచించాం. వ్యాధులు, విషజ్వరాలు నివారణకు వైద్యాశాఖాధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించాం. రాష్ట్రంలో రూ.5,438 కోట్ల మేర నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా. అన్ని శాఖల నుంచి పూర్తి అంచనాలు సాగుతున్నాయి.

### కొత్త ఆస్తి పత్రాలు, సర్టిఫికెట్లు ఇచ్చేలా చర్యలు

అర్ధరాత్రి ఇళ్లను వరద చుట్టుముట్టడంతో ఆస్తి పత్రాలు, భూముల పట్టాదారు పాసుపుస్తకాలు, పిల్లల సర్టిఫికెట్లు, ఆధార్ కార్డులు, ఇతర ప్రభుత్వ గుర్తింపు పత్రాలు.. కొన్ని తడిసిముద్ద కాగా, మరికొన్ని కొట్టుకుపోయాయి. వివరాలు సేకరించి, ఎఫ్ఐఆర్ నమోదు చేసి కొత్తవి ఇచ్చేలా చర్యలు చేపడతాం. మహబూబాబాద్ జిల్లా పురుషోత్తమాయగూడెం సమీపంలో తాత్కాలికంగా జాతీయ రహదారిని పునరుద్ధరి ంచి.. సాంకేతిక నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి సమస్య పునరావృతం కాకుండా ఆకేరు వాగుపై వంతెనను పటిష్ఠం చేస్తాం. ఖమ్మంలో మున్నేరు రిటైనింగ్ వాల్ ఎత్తు పెంపుపై ఇంజినీర్లతో మాట్లాడిన తర్వాత నిర్ణయం తీసుకుంటాం.

### మాజీ మంత్రిపై ఫిర్యాదు వచ్చింది..

ఉమ్మడి రాష్ట్రంలో కంటే గత పదేళ్లలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని కొందరు ఆక్రమణలకు పాల్పడ్డారు. ఖమ్మంలోని వివిధ ప్రాంతాల్లో వరదలు ముంచెత్తడానికీ మాజీ మంత్రి కారణమని నాకు ఫిర్యాదు వచ్చింది. వాస్తవాలను పరిశీలించి.. అవసరమైన చర్యలు చేపట్టాలని రెవెన్యూ మంత్రికి సూచించా. న్యాయస్థానాల ఉత్తర్వులకు లోబడే చెరువులు, నాలాల రక్షణకు చర్యలు తీసుకుంటాం. అధికారులు తమ వద్ద ఉన్న ఆధారాలతో పకడ్బందీగా నివేదికలు రూపొందించి చర్యలు తీసుకోవాలి. ఆక్రమణలకు సహకరించిన అధికారులను కూడా వదిలిపెట్టేది లేదు. గత ప్రభుత్వం చేసింది మిషన్ కాకతీయ కాదు.. కమీషన్ కాకతీయ. చెరువుల్లో మట్టిని అమ్ముకునేందుకే అప్పటి ప్రభుత్వం ఆ కార్యక్రమం చేపట్టింది. అందుకే గతంలో తెగని చెరువులు ఇప్పుడు తెగుతున్నాయి. వరదలపై మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు.. భారాస నాయకుడు పువ్వాడ అజయ్ ఆక్రమణపై స్పందించాలి. ఆదర్శంగా ఉండాలంటే అజయ్ ఆక్రమించి నిర్మించిన కట్టడాలను హరీశ్‌రావు కూల్చేయాలి.

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం వద్ద భారీ వర్షాలకు ఆకేరు వాగుపై కొట్టుకుపోయిన హైలెవల్ వంతెన, కోతకు గురైన 365 జాతీయ రహదారిని పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. చిత్రంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్ తదితరులు

### మూడు తండాలు ఒకేచోట ఉండేలా

ఏటా ముంపునకు గురవుతున్న మహబూబాబాద్ జిల్లా సీతారాం తండాతో పాటు మరో రెండు తండాల ప్రజలు ఎక్కడైనా సురక్షితమైన ప్రాంతంలో ఇళ్లు కట్టుకొని.. అక్కడికి తరలిపోతామని అంటున్నారని స్థానిక ఎమ్మెల్యే నా దృష్టికి తీసుకొచ్చారు. ఈ మూడు తండాలను ఒకేచోట పెద్ద పంచాయతీగా ఉండేలా స్థలాన్ని, దానికి సంబంధించిన లేఅవుట్‌ను ఖరారు చేయాలని కలెక్టర్‌కు ఆదేశాలిస్తున్నాను. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, కలెక్టర్, సంబంధిత అధికారులు కాలనీ నిర్మించడానికి అవసరమైన వివరాలు తక్షణమే పంపిస్తే.. ప్రభుత్వం నుంచి అనుమతిస్తాం.

### ప్రజాప్రతినిధులు ప్రజల్లోకి వెళ్లాలి

ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రజల మధ్యన ఉండాలి. కష్టనష్టాలు ఎదురైనప్పుడు ఆర్థికంగా ఆదుకోకపోయినా మనోధైర్యం కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. స్వచ్ఛంద సంస్థలు కూడా మానవీయ కోణంలో ఆలోచించి బాధితులకు ధైర్యం కల్పించాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సీఎం పర్యటనల్లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతక్క, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, ఎమ్మెల్యేలు మురళీనాయక్, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, యశస్వినిరెడ్డి, కోరం కనకయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, అధికారులు పాల్గొన్నారు. సీఎం సీతారాం తండా పర్యటన సందర్భంగా ఆయనకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తన ఒక నెల జీతాన్ని సీఎం సహాయనిధికి విరాళంగా అందించారు.

### బంగారం.. నగదు కొట్టుకుపోయాయి

సీతారాం తండాను సందర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి ఇస్లావత్ మంగీలాల్‌ను పరామర్శించారు. నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. 'శనివారం రాత్రి 2:30 గంటల సమయంలో వాగు వరద ఒక్కసారిగా తండాలోకి వచ్చింది. ఇల్లంతా సగానికిపైగా మునుగుతుండగా నా భార్య ఇస్లావత్ కవిత, పిల్లలతో కలిసి బయటకు వెళ్లాం. తర్వాత తిరిగివచ్చి చూస్తే ఇంట్లో దాచుకున్న రూ.80 వేలు, తులంన్నర పుస్తెలతాడు వరదలో కొట్టుకుపోయాయి. బియ్యం, ఇతర వస్తువులన్నీ పనికిరాకుండా పోయాయి' అని మంగీలాల్ తెలిపారు. ప్రభుత్వపరంగా ఎలాంటి సాయం అందించాలని సీఎం ప్రశ్నించగా.. తమకు ఇల్లు కావాలని మంగీలాల్ కోరారు. దానికి సీఎం బదులిస్తూ.. 'సరే! మీరు కోరినట్లే చేస్తాం' అని హామీ ఇచ్చారు.

### ..ప్రధానిని కలిసేందుకు వెనకాడం

ఖమ్మంలో పాత్రికేయులతో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మల్లు భట్టివిక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు

వరద విలయాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించి, తక్షణ సాయంగా రూ.2 వేల కోట్లు విడుదల చేయాలని ప్రధానికి లేఖ రాశాం. ఇక్కడి విపత్కర పరిస్థితులను పరిశీలించేందుకు స్వయంగా రావాలని కోరుతున్నాం. ప్రధాని స్పందన కోసం ఎదురుచూస్తున్నాం. లేనిపక్షంలో ప్రభుత్వం తరఫున ప్రధానిని కలిసేందుకు వెనకాడం. మృతులకు రూ.50 లక్షల చొప్పున చెల్లించాలని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, భాజపాలకు సమానంగా ఎంపీ స్థానాలు ఉన్నందున.. కేంద్రం తరఫున ఆయన 50 శాతం పరిహారం తీసుకొస్తే మిగతాది భరించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం.

### ఆక్రమణలపై కఠిన చర్యలకు వెనకాడం

చెరువులను లేదా నాలాలను ఆక్రమించుకున్న వారిలో ప్రజాప్రతినిధులుండొచ్చు.. ఇతరులుండొచ్చు.. సమాజంలో బాగా పలుకుబడి కలిగినవారు ఉండొచ్చు.. ఎవరైనా సరే ఆక్రమించుకున్న భూములను అప్పగిస్తే వారికి గౌరవంగా ఉంటుంది. ప్రభుత్వానికి వెసులుబాటుగా ఉంటుంది. అలా చేయకపోతే సర్కారు కఠిన చర్యలు తీసుకోవడానికి వెనకాడదు. ఏ ఒత్తిడి వచ్చినా తట్టుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

### నోరుమెదపని ప్రతిపక్ష నేత

చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా భారీ వర్షాలు, వరదలు వచ్చి ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో ఉంటే ప్రతిపక్ష నేతగా బాధితులకు భరోసా ఇవ్వాల్సిన కేసీఆర్.. కనీసం నోరు మెదపటం లేదు. ఆయనను ప్రజలు చూసి చాలా రోజులైంది. ఆయన బయటకు రావడం లేదు. మరొకాయన విదేశాల్లో జల్సాలు చేస్తూ ఏదేదో మాట్లాడుతున్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న నాయకులు ఎక్కడ ప్రమాదం జరిగినా ఒక్కరోజు కూడా బయటకు వెళ్లలేదు. బురద, వరద రాజకీయం చేయడం తగదు.

# మూడో రోజూ ముంపులోనే

- మొదటి పేజి తరువాయి

బంధువుల ఇళ్లకు వెళ్లిపోయారు. ఎక్కడ చూసినా, ఆహారం కోసం బారులుదీరి కన్పిస్తున్నారు. అక్కడక్కడ తొక్కిసలాట జరిగింది. శనివారం ఎనిమిది అడుగుల వరకు ఉన్న బుడమేరు వరద ముంపు.. మంగళవారం రాత్రికి మూడు అడుగులకు తగ్గింది. మరో రెండు రోజుల్లో కాలనీల్లో నీరు తొలగవచ్చని అంచనా వేస్తున్నారు.

### అందరూ సహాయక చర్యల్లోనే..

సీఎం చంద్రబాబు ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షించడంతో పాటు పలు పలు కాలనీల్లో తిరిగారు. హెలికాప్టర్‌లో సింగ్‌నగర్, చిట్టినగర్ ప్రాంతాలను పరిశీలించారు. అధికారులు అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 179 సచివాలయాల పరిధిలో 32 మంది ఐఏఎస్‌లను ఇన్‌ఛార్జులుగా నియమించారు. సీఎం ఆదేశాలతో మంత్రులు, ప్రజాప్రతినిధులు కాలనీల్లో పర్యటించి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఆహారం, తాగునీరు అందేలా చర్యలు తీసుకున్నారు. పలు ప్రాంతాల నుంచి సహాయం కోసం అభ్యర్థనలు అందుతూనే ఉన్నాయి. ఆరు హెలికాప్టర్లు, 30 డ్రోన్ల ద్వారా లక్షల ప్యాకెట్ల ఆహారం, మంచినీళ్లు సరఫరా చేశారు. నీటి ఉద్ధృతి తక్కువగా ఉన్న కాలనీల్లో ట్రాక్టర్ల ద్వారా నిత్యావసరాలు అందించారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, రోగులకు చికిత్స అందిస్తున్నారు. బుడమేరుకు ఎగువ నుంచి 600 క్యూసెక్కుల వరద వస్తుండగా, 500 క్యూసెక్కులు డైవర్షన్ కెనాల్‌కు, 100 క్యూసెక్కులు డ్రెయిన్‌కు వదులుతున్నారు. ప్రవాహ ఉద్ధృతి తగ్గినా, మంగళవారం కూడా దిగువ ప్రాంతంలో పలు గ్రామాలను ముంచెత్తింది. నగరంలోని వరద క్రమంగా డ్రెయిన్‌లోకి పారుతోంది. దీంతో దిగువన గూడవల్లి, కేసరపల్లి, గన్నవరం, బాపులపాడు ప్రాంతాలను ముంచెత్తింది. మధురానగర్, గూడవల్లి వద్ద గండ్లు పడి సమీప కాలనీలు, జక్కులనెక్కలం గ్రామాలు నీట మునిగాయి. పంట పొలాల్లోకి నీరు చేరింది. కొల్లేరు వద్ద వరద ప్రవాహం నెమ్మదిగా ఉందని, అందుకే ఎగువ ప్రాంతాల్లో నీరు వెనక్కి కమ్ముతోందని ఇంజినీర్లు చెబుతున్నారు.

### దివిసీమలో భయం భయం

కృష్ణా నదికి వరద తగ్గుముఖం పట్టినా, ఇంకా భారీగానే వస్తోంది. మంగళవారం దాదాపు 7 లక్షల క్యూసెక్కుల వరద రావడంతో దివిసీమ ప్రజలు భయం గుప్పిట్లో ఉన్నారు. కృష్ణా జిల్లాలోనూ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. లంక గ్రామాల వారిని పునరావాస కేంద్రాలకు తరలించారు. పంట పొలాలను వరద ముంచెత్తి, భారీగా పంట నష్టం ఏర్పడింది.

# ధ్వంసమైన ఇళ్లు.. 'నిరాశ నిండిన కళ్లు'

- మొదటి పేజి తరువాయి

పరిశీలించగా దయనీయ పరిస్థితులు కళ్లకు కట్టాయి. వర్షం వెలిసి, వరద తగ్గిన తర్వాత ఆయా ప్రాంతాల్లో బాధితులు కాళ్లూ.. చేతులు కూడదీసుకుని ఇళ్లకు చేరుతున్నారు. బురద నిండిన ఇళ్లను, ఇసుక మేటలో రూపుమారిన పొలాలను, కొట్టుకుపోయిన రోడ్లను చూస్తూ హతాశులవుతున్నారు.

### ఖమ్మంలో కన్నీటి కాలనీలు

ఖమ్మం నగరంపై మున్నేరు ఆదివారం తెల్లవారుజామున సునామీలా విరుచుకుపడగా... ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని సురక్షిత ప్రాంతాలకు తరలిపోయిన బాధితులు ఇళ్లకు చేరుకుంటున్నారు. తమ వీధులను, ఇళ్లను చూసి గుండెలు బాదుకుంటున్నారు. ప్రతి నివాసంలోనూ రెండు నుంచి నాలుగు అడుగుల మేర ఒండ్రు మట్టి మేటలు వేసింది. కన్నీటిని తుడుచుకోవడానికి కనీసం తువ్వాలు కూడా లేదంటే వారి దయనీయ పరిస్థితిని అంచనా వేయవచ్చు. చేతికందిన వస్తువుతో వరదను ఎత్తిపోస్తున్నారు. ట్యాంకర్లతో నీటిని కొనుక్కుంటూ బురదను కడుతున్నారు. కుట్టుపనితో కుటుంబాన్ని పోషించుకుంటున్న నాగమణి, చిన్నచితకా పనులతో పిల్లలను బతికించుకుంటున్న రాజేశ్వరి, రోజూవారీ కూలీతో పొట్ట నింపుకొంటున్న రాణి, ఆటో నడిపుతూ ఇంటిని చూసుకుంటున్న మధు, పాషా తదితరులు ఇప్పటికీ షాక్ నుంచి తేరుకోవడంలేదు. ఇకపై ఎలా బతకాలో తెలియడం లేదని వాపోయారు. జలవిలయంతో కుదేలైన ఖమ్మం నుంచి 'ఈనాడు' అందిస్తున్న ప్రత్యేక కథనం..

### గృహకల్పలో 720 నివాసాలకు నష్టం

ఖమ్మంలోకి మున్నేరు అడుగుపెట్టే ప్రాంతంలోనే... పోలేపల్లి పంచాయతీలో రాజీవ్ గృహకల్ప సముదాయాలు ఉంటాయి. వరద పోటు మొదట ఈ బస్తీనే తాకడంతో ఒక్క ఇంట్లోనూ వస్తువు మిగల్లేదు. కట్టుబట్టలతో బయటపడిన జనానికి చివరికి అవే మిగిలాయి. సాయినగర్, వెంకటేశ్వర కాలనీ, బొక్కలగడ్డ తండా, మోతీనగర్, జలగంనగర్ ఇలా వరుస పెట్టి ఊరూవాడను వరద ఊడ్చేసింది. వేల నివాసాలు.. లక్షకు పైగా జనం.. బాధితులుగా మారారు. రాజీవ్ గృహకల్పలోని 33 బ్లాకుల్లోని 720 నివాసాలకు వరద నష్టం చేసింది. కిలోమీటర్ల వేగంతో వరద తాకడంతో మూడంతస్తులు ఉండే బ్లాకులు కంపించాయి. ఒక్కో బ్లాకులో కనీసం ఇరవైకిపైగా గృహాల గోడలు బీటలువారాయి. దర్వాజలు, తలుపులు, కిటికీలు కొట్టుకుపోయాయి. గ్యాస్ సిలిండర్లు, పొయ్యిలు, మంచాలు, పరుపుల ఆచూకీ లేదు. బ్యాగులు, ఇతర సామగ్రి అంతా మున్నేరార్పణం అయింది. "మూడు గంటలప్పుడు వరద వస్తోందని మైకులో హెచ్చరించారు. ఇంట్లో ముఖ్యమైన వాటిని సజ్జమీద పెట్టి తలుపులకు తాళం పెట్టానో లేదో... వరద పెరిగింది. ఇక్కడి నుంచి బయటి ప్రాంతాలకు పరుగులు తీశాం. ఆదివారం ఉదయానికి రెండంతస్తుల మేర నీళ్లు నిలిచాయి. ఆ వేగానికి నా ఇంటి దర్వాజలు, తలుపులు, కిటికీ, గ్యాస్ బండ కొట్టుకుపోయాయి' అంటూ 29వ బ్లాక్‌లోని 103 నంబరు ఇంట్లో నివసించే గృహిణి రమాదేవి కన్నీటి పర్యంతమయ్యారు.

# మరో రెండింటిపైనా విజి'లెన్స్'

- మొదటి పేజి తరువాయి

2,100 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి మునుపటి భారాస ప్రభుత్వం 2021లో శంకుస్థాపన చేసింది. అప్పట్లో రూ.1,100 కోట్లతో నిర్మించాలని నిర్ణయించారు. 2025 మార్చి నాటికి నిర్మాణం పూర్తి కావాలి. నిర్మాణ క్రమంలో అంచనా వ్యయాన్ని రూ.626 కోట్లు పెంచారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెరిగిన అంచనా వ్యయానికి అధికారిక ఉత్తర్వులు జారీ కాని విషయం వెలుగులోకి వచ్చింది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ పర్యటన సందర్భంగా ఆస్పత్రి నిర్మాణ వ్యయాన్ని భారీగా పెంచారంటూ పలువురు ప్రజాప్రతినిధులు ఫిర్యాదు చేశారు. అధికారిక ఉత్తర్వులు ఉన్నాయా? లేవా? అన్నది విచారణ చేయాలని ఆయన ఉన్నతాధికారులను ఆదేశించారు. పెంపుదల వాస్తవమేనని, అధికారిక ఉత్తర్వులు జారీ కాలేదంటూ అందుకు సంబంధించిన దస్త్రాలతో కూడిన నివేదికను ఉన్నతాధికారులు ప్రభుత్వానికి పంపారు. నిర్మాణ వ్యయం పెంపుదలపై విజిలెన్స్ విచారణ నిర్వహించాల్సిందిగా ముఖ్యమంత్రికి రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి లేఖ రాసినట్లు సమాచారం. ఆ మేరకు ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఆ ఉత్తర్వుల మేరకు విజిలెన్స్ అధికారులు వరంగల్ వెళ్లి పరిశీలించారు. తాజాగా హైదరాబాద్‌లోని రహదారులు, భవనాల శాఖ ప్రధాన కార్యాలయంలో ఆస్పత్రికి సంబంధించిన దస్త్రాలను సేకరించారు.

### నాటి ప్రభుత్వానికి రేవంత్ లేఖ..

మరో రెండు అంశాలపై కూడా విజిలెన్స్ విచారణ త్వరలో ప్రారంభం అవుతుందని రహదారులు, భవనాల శాఖ అధికారులు చెబుతున్నారు. అమరవీరుల స్మారక స్తూప నిర్మాణ వ్యయం కూడా భారీగా పెంచటానికి కారణాలపై విజిలెన్స్ దర్యాప్తు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు అధికారులు చెబుతున్నారు. అంచనా వ్యయం పెంపుపై ఎంపీగా రేవంత్‌రెడ్డి గతంలోనే ప్రభుత్వానికి లేఖ రాశారు. భారాస రెండోసారి అధికారంలోకి వచ్చాక నిజామాబాద్ జిల్లాకు మంజూరు చేసిన రహదారుల్లో అత్యధికం ఒకే గుత్తేదారుకు కట్టబెట్టడంపై కూడా ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. తొలుత శాఖాపరంగా పరిశీలించిన అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినట్లు సమాచారం. ఆ మేరకు ఆ అంశంపై కూడా విజిలెన్స్ విచారణ నిర్వహించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. అదే జరిగితే ఆర్అండ్‌బీలో ఒకే సమయంలో ఇన్ని విజిలెన్స్ విచారణలు జరగడం రికార్డవుతుంది.

# ఇద్దరు కుమార్తెలున్న జగన్... హీరోయిన్ జెత్వానీ గురించి ఎందుకు ఆలోచించలేదు

నటి కాదంబరి జెత్వానీని కట్టడి చేయడానికి మాజీ ముఖ్యమంత్రి జగన్, పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాల్ కలిసి ప్లాన్ చేశారని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఆరోపించారు. యాక్టింగ్ ఫీల్డ్ లోకి వచ్చి ఎదగాలనుకున్న జెత్వానీని మానసికంగా వేధించారని చెప్పారు. ఆమె కేసు పెట్టబోతే నిర్బంధించి వేధించారని అన్నారు. ఉన్నత కుటుంబానికి చెందిన జెత్వానీని ఇక్కడకు తీసుకొచ్చి అరెస్ట్ చేశారని మండిపడ్డారు. జగన్ కు తెలియకుండానే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు వ్యవహరిస్తారా? అని షర్మిల ప్రశ్నించారు. ఇద్దరు కుమార్తెలు ఉన్న జగన్... జెత్వానీకి జరుగుతున్న అన్యాయంపై ఎందుకు ఆలోచించలేదని ప్రశ్నించారు. సజ్జన్ జిందాల్ తో ఉన్న సాన్నిహిత్యాన్ని జగన్ గొప్పగా చెప్పుకున్నారని గుర్తు చేశారు. జిందాల్ కు కోట్ల రూపాయల విలువైన ఆస్తులను జగన్ ఎందుకు కట్టబెట్టారో చెప్పాలని డిమాండ్ చేశారు. జెత్వానీకి అండగా ఉండి, ఆమె కోసం పోరాడేందుకు తాను సిద్ధమని చెప్పారు. కడప స్టీల్ ప్లాంట్ పై కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని షర్మిల విమర్శించారు. గత ఏడాది సీఎం హోదాలో స్టీల్ ప్లాంట్ కు జగన్ శంకుస్థాపన చేసినా... ఆ తర్వాత దాన్ని పట్టించుకోలేదని దుయ్యబట్టారు. గుడ్లవల్లేరు కాలేజీలో సీక్రెట్ కెమెరాలు అనేది ఫేక్ ప్రచారం అని తాము భావిస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తరపున తమ టీమ్స్ వెళ్లి సర్వే చేస్తే అంతా ఫేక్ అని తేలిందని వెల్లడించారు. కెమెరాలు పెట్టినట్టు ఎవరైనా నిజాలు బయటపెడితే బాధితుల తరపున పోరాడతామని చెప్పారు.

# విజయవాడలో వరద ఉద్ధృతి తగ్గుతోంది

ప్రకాశం బ్యారేజి వద్ద వరద ఉద్ధృతి క్రమంగా తగ్గుతోంది. నిన్న 11 లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉండగా, నేడు అది 7 లక్షలకు తగ్గింది. అటు విజయవాడ నగరంలోనూ పరిస్థితులు కొద్దిగా మెరుగయ్యాయి. ఈ నేపథ్యంలో, మంత్రి నారాయణ మాట్లాడుతూ, విజయవాడలో వరద ఉద్ధృతి తగ్గుతోందన్నారు. వరద బాధితులందరికీ ఆహారం అందేలా ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఇవాళ 8.5 లక్షల భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశామని తెలిపారు. అదే సంఖ్యలో అల్పాహార పొట్లాలను కూడా అందజేశామని మంత్రి నారాయణ వివరించారు. విజయవాడలో కాలువల్లో పెద్ద ఎత్తున పూడిక పేరుకుపోయిందని, వరద ప్రభావిత ప్రాంతాల్లో రోడ్లపై భారీగా మట్టి, ఇసుక చేరిందని, యుద్ధ ప్రాతిపదికపై ఆ మట్టి, ఇసుక తొలగిస్తామని వెల్లడించారు. నీరు తగ్గాక, రోడ్లపై మురుగు లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రేపటి నుంచే ఈ కార్యాచరణ మొదలవుతుందని చెప్పారు. పారిశుద్ధ్య పనులకు సంబంధించి ఒక్కో డివిజన్ ను ఒక్కో మున్సిపల్ కమిషనర్ కు అప్పగించామని, ఒక్కో సచివాలయానికి ఒక్కో ప్రత్యేక అధికారి ఉంటారని వివరించారు. ముంపు ప్రాంతాల్లో పారిశుద్ధ్యం కోసం 10 వేల మంది కార్మికులు కావాలని నారాయణ పేర్కొన్నారు. వరద నీరు తగ్గాక అగ్నిమాపక శాఖ ట్యాంకర్లతో రోడ్లు శుభ్రం చేస్తామని చెప్పారు. అంటు వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్, ఫాగింగ్ పనులు చేపడతామని... వైద్య శాఖతో కలిసి మెడికల్ క్యాంపులు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు.

# వారం రోజుల్లో 'గాంధీ'లో ఐవీఎఫ్

గాంధీ ఆస్పత్రిలో వారం రోజుల్లోనే ఐవీఎఫ్ కేంద్రాన్ని ప్రారంభిస్తామని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా చెప్పారు. ఇవాళ గాంధీ దవా ఖానను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. బెడ్, ఓపీ వివరాలను పరిశీలించారు. మంకీ ఫాక్స్ వార్డుల ప్రిపరేషన్ పై ఆరా తీశారు. డెంగీ కేసుల పురోగతిని పరిశీలించారు.

మందుల కొరతపై ఆరారరర తీశారు. గాంధీ ఆస్పత్రిలో అటెండెంట్లు నేలపై కూర్చోవడం వల్ల బయటికి తప్పుడు సమాచారం వెళుతుందని, సరిపడా కుర్చీలు సమకూర్చాలని అధికారులకు సూచించారు. ఆస్పత్రిలోని అన్ని వార్డులను మంత్రి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...' నేను గాంధీలో పుట్టా. దళిత బిడ్డను. గాంధీ, ఉస్మానియా దవాఖానలకు వచ్చే రోగులు అంతా నా అక్క చెల్లెళ్ళలాగా.. దొరను కాదు, నా వాళ్ళను సరిగా చూసుకోవడం నా బాధ్యత. ప్రతిపక్ష నాయకులు దొరల్లా మాట్లాడ్తున్నారు. ఎక్కువ కాలం ఒకేచోట తిష్ట వేసిన వాళ్ళని బదిలీ చేశాం. ఆసుపత్రుల్లో వైద్యుల కొరత ఉంది అనటం సరికాదు. కాంట్రాక్ట్ పద్ధతుల్లోను వైద్యులను తీసుకుంటున్నాం.

# తెలంగాణలో కొత్త విద్యా కమిషన్.. ఉత్తర్వులు జారీ

- మొదటి పేజి తరువాయి

ఏర్పాటు చేయనుంది. ప్రీ ప్రైమరీ నుంచి ఉన్నత విద్య వరకు సమగ్ర పాలసీ తయారీలో ఈ కమిషన్ కీలక పాత్ర పోషించనుంది. చైర్మన్, సభ్యులను త్వరలో నియమిస్తామని ప్రభుత్వం తెలిపింది. విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకు రావాలని సీఎం రేవంత్ రెడ్డి పలుమార్లు అభిప్రాయపడ్డారు. ఇందులో భాగంగా ఈరోజు విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# ఖమ్మంలో ఉద్రిక్తత.. హరీశ్ రావు కారుపై రాళ్ల దాడి

- మొదటి పేజి తరువాయి

మాట్లాడిన ఆయన.. సీఎం రేవంత్ పాలనపై పట్టు కోల్పోయారని విమర్శించారు. వరదలు తగ్గి రెండు రోజులైనా బాధితులకు సాయం అందలేదన్నారు. రేవంత్ ప్రతిపక్షాలపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. సాగర్ కెనాల్ తెగడానికి ప్రభుత్వ నిర్లక్షమేనన్నారు. వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందన్నారు హరీశ్

# జేసీబీపై 22 కిలోమీటర్లు

- మొదటి పేజి తరువాయి

తాజాగా విజయవాడను అతలాకుతలం చేసిన వరదల వరకు ఎప్పుడు విపత్తు వచ్చినా కనిపించేది ఇదే. అధికారమనేది పెత్తనం చేయడానికి కాదని అధికారులు, సహచర మంత్రులకు చెబుతూనే దాన్ని పాటించి చూపిస్తున్నారు. మంగళవారం వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆయన చేపట్టిన పర్యటన మరోసారి దీన్ని రుజువు చేసింది. కాన్వాయ్‌ను కూడా పక్కనపెట్టి ఏకంగా నాలుగున్నర గంటలపాటు జేసీబీపై ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతంలో మోకాలిలోతు నీటిలో నడుస్తూ బాధితులకు ధైర్యం చెబుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

### బాధితులకు పరామర్శ.. సాయంపై ఆరా

విజయవాడలోని జక్కంపూడిలో జేసీబీ ఎక్కిన చంద్రబాబు సుమారు 22 కిలోమీటర్ల మేర దానిపై ప్రయాణించారు. ఒంటి గంటకు పర్యటన ప్రారంభించిన ఆయన మధ్యాహ్న భోజనం కూడా చేయకుండా నాలుగున్నర గంటలపాటు జేసీబీపైనే తిరుగుతూ పరిస్థితిని పర్యవేక్షించారు. భవానీపురం, జక్కంపూడి, వాంబేకాలనీ, అంబాపురం, కండ్రిక, నున్న, ఇన్నర్‌రింగ్ రోడ్ ప్రాంతాల్లో పొక్లెయిన్‌పై ప్రయాణిస్తూ.. పలు చోట్ల నడుములోతు నీటిలోనూ నడుచుకుంటూ ఇంటింటికీ వెళ్లి బాధితులకు ధైర్యం చెప్పారు. అధికారులు ఒక వైపు వెళదామంటే.. కాదు మరోవైపు వెళ్లాలంటూ ఆయనే ఆయా ప్రాంతాలను ఎంచుకున్నారు. ప్రధాన మార్గాల్లోనే కాకుండా అటు, ఇటుగా ఉన్న కాలనీల్లోకి కూడా వెళ్లారు. దారి పొడవునా బాధితులను పలకరించారు. ఆహారం, నీళ్లు అందుతున్నాయా అని ఆరా తీశారు. జక్కంపూడిలో పలువురు చిన్నారులు తమ ఇల్లు వరద ధాటికి కూలిపోయిందని ఆవేదన వ్యక్తం చేయగా.. 'ధైర్యంగా ఉండండి. ఇల్లు కట్టిస్తా' అని భరోసా ఇచ్చారు. సమస్యలన్నీ పరిష్కరిస్తానని బాధితుల్లో స్థైర్యం నింపారు.

# వీకోట మండలంలో 144 సెక్షన్ అమలు

పలమనేరు నియోజకవర్గం, సెప్టెంబర్ 3 ,సీకే న్యూస్.



క్రికెట్ ఆడుతూ. .. ఇరువర్గాలు ఘర్షణ పడి, వీకోట పట్టణంలో లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తింది..

ఎవరైతే ఘటనకు కారణమైన వ్యక్తులు ఉన్నారో వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయి..

వాట్సప్, ఫేస్బుక్ గ్రూపుల్లో అనవసరంగా అనుచితమైన పోస్టులు పెట్టుకొని లా అండ్ ఆర్డర్ ఇష్యూ తీసుకురావద్దన్నారు

వి.కోట పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా 144 సెక్షన్ అమల్లో ఉన్నందువల్ల, ప్రజలు గుంపులు గుంపులుగా ఉండరాదు. దుకాణాల వద్ద నలుగురు కన్నా వ్యక్తులు గుమిగూడి ఉండరాదు. ర్యాలీలు మరియు ధర్నాలకు ఎలాంటి అనుమతులు లేవు. ప్రజలు దయచేసి సంయమనం పాటించాలి. నిన్నటి దినం జరిగిన సంఘటనలపై, బాధితుల ఫిర్యాదు మేరకు, తగిన చర్యలు, ఆస్తి నష్టం జరిగిన వారికి ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం, తప్పు చేసిన వారు చట్టపరంగా కఠిన శిక్షకు గురి అవుతారు. చిత్తూరు జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ, శాంతి కమిటీ సభ్యులతో మాట్లాడడం జరిగినది. ఎవరైనా అట్లు చట్టాన్ని అతిక్రమించిన ఎడల చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడును.

ఇట్లు.... చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, కలెక్టర్ సుమిత్ కుమార్.

# అకాల వర్షాలతో వరదలతో అతలాకుతులమవుతున్న ప్రజలకు సహాయ చర్యలు చేపట్టాలి....

- నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి!!!
- ఏఐకేఎంఎస్ డిమాండ్!!!



సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 03:రాష్ట్రంలో వర్షాలతో వరదలతో అతలాకుతులమవుతున్న ప్రజలను ఆదుకోవాలని చాయ చర్యలు చేపట్టాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెపు ఆడవెయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

స్థానిక న్యూ డెమోక్రసీ కార్యాలయంలో ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇటీవల రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు వరదలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం కనీస సహాయ చర్యలు చేపట్టకపోవడం విడ్డూరమని అన్నారు.అలాగే రైతాంగం వేసిన పంటలు నీట మునిగి పంట నష్టం వాటిల్లిందని వెంటనే పంట నష్టాన్ని అంచనావేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు పంటలకు బీమా సౌకర్యాన్ని పునరుద్ధరించాలని కోరారు ప్రాణాలు కోల్పోయిన ప్రజలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారుఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు మామిడాల సోమయ్య నాయకులు ఇక్కిరి సహదేవ్ నేరేడు స్వామి అన్ రెడ్డి బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# హనుమాన్ దేవాలయానికి జాలి.పెన్సింగ్. దాత.యువ నాయకులు..అయిత. పరంజోతి

సీ కే న్యూస్ చేగుంట సెప్టెంబర్ 04 రిపోటర్ ( కొండి శ్రీనివాస్ )



మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో హనుమాన్ దేవాలయానికి కోతులురావడం తో.దేవాలయనికి వచ్చే భక్తులు భయంతో రావడాని గమనించిన.భక్తులు అయిత.పరంజోతి దృష్టికి తీసుకురావడంతో. ప్రజలకు ఇబంది కలగకుండా దేవాలయం చుట్టూ జాలి ఫెన్సింగ్ ను అయిత పరంజ్యోతి వేయించారు. మంగళవారం రోజున సుమారు 35 వేల రూపాయలు ఖర్చుతో హనుమాన్ దేవాలయం చుట్టూ కోతులు లోపలికి రాకుండా జాలి ఫెన్సింగ్ వేయించినట్లు తెలిపారు. భక్తులు ప్రశాంతంగా పూజలు చేసుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో అయిత పరంజ్యోతి దంపతులు,తౌడుపునూరు నగేష్, శ్రీనివాస్, హనుమాన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు

# చేగుంట సంద్రుగు బ్రదర్స్ వారు నిర్వహించిన పలారం బండి కార్యక్రమంలో.దుబ్బాక. కాంగ్రెస్ పార్టీఇంచార్జి

సీ కే న్యూస్ చేగుంట సెప్టెంబర్ 04 (కొండి శ్రీనివాస్ ) చేగుంట మండలంలో.జరిగిన శ్రీ ఉజ్జయిని మహంకాళి జాతర ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు సంద్రుగు బ్రదర్స్ నిర్వహించిన పలారం బండి కార్యక్రమంలోముఖ్య అతిథి. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి.చెరుకు. శ్రీనివాస్ రెడ్డి పాల్గొని అమ్మ వారికి కొబ్బరికాయ కొట్టిఫలహారం బండిని ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమంలో చేగుంట సంద్రుగు బ్రదర్స్ సతీష్. హరీష్.రాజు. శ్రీకాంత్.వారి మిత్ర బృందం,మరియు చేగుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వివిధ గ్రామాల కార్యకర్తలు వివిధ సంఘాలు అధ్యక్షులు, మండల్ సినియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు,



# నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన చర్ల ప్లాటూన్ ఏరియా కమిటీ సభ్యుడు లొంగుబాటు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 03,నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ చర్ల ప్లాటూన్ లో ఏరియా కమిటీ సభ్యుడిగా పనిచేస్తున్న మడకం అయితాల్ (అయిత), తండ్రి. ఉరయ్య, 24 సంవత్సరం , నివాసం కొరకటపాడు గ్రామం, చర్ల మండలం అను వ్యక్తి జిల్లా పోలీసులు మరియు 141 బెటాలియన్ సిఆర్పిఎఫ్ అధికారుల ఎదుట లొంగిపోయారు.

లొంగిపోయిన సభ్యుడి వివరాలు:-మడకం అయితాల్ (అయిత) 2017 సంవత్సరంలో నిషేదిత సిపిఐ మావోయిస్ట్ పార్టీలో మిలీషియా సభ్యుడిగా చేరి, మిలీషియా కమాండర్ అయిన సోడి జోగయ్యతో కలిసి 2020 వరకు పని చేసినాడు. సోడి జోగయ్య మరణానంతరం ఇతను ధళ సభ్యుడిగా ప్రమోషన్ పొంది చర్ల ప్లటూన్ లో పనిచేసినాడు. 2021లో ఏరియా కమిటీ సభ్యుడిగా పదోన్నతి పొంది ఇప్పటి వరకు చర్ల ప్లటూన్ లో కీలక పాత్ర పోషించాడు.

ఇతనిపై తెలంగాణా ప్రభుత్వం తరఫున 04 లక్షల రూపాయల రివార్డ్ కలదు. జిల్లా పోలీసులు ఏర్పాటు చేసిన "ఆపరేషన్ చేయూత" ద్వారా కౌన్సిలింగ్ కార్యక్రమంలో హాజరయిన కుటుంబ సభ్యులు మావోయిస్టు పార్టీలో దళ సభ్యులుగా పనిచేస్తున్న వారి కుటుంబ సభ్యులను బయటకు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగానే మంగళవారం మడకం అయితే మెరుగైన వైద్యం పొంది జనజీవన స్రవంతిలో కలిసి సాధారణ జీవితాన్ని గడపాలని నిర్ణయించుకుని లొంగిపోయారు.


మావోయిస్టు పార్టీ నాయకులు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం అమాయకపు ఆదివాసీలను, ఆదివాసి మైనర్ పిల్లలను బలవంతంగా పార్టీలో సభ్యులుగా చేర్చుకుని, ఆదివాసీ ప్రజలను బెదిరిస్తూ బలవంతపు వసూళ్లకు కూడా పాల్పడుతున్నారు. వారికి సహకరించని తమ పార్టీ సభ్యులను కూడా పోలీసు ఇన్ఫార్మర్ల నెపంతో అతి కిరాతకంగా హత్యలు చేస్తూ, వారి కుటుంబాలను నాశనం చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుండి జీవనం సాగించడానికి ఏజెన్సీ ప్రాంతాల్లో పని చేయడానికి వచ్చే యువకులను, వారి కుటుంబ సభ్యులను మావోయిస్టు పార్టీ నాయకులు బెదిరింపులకు గురిచేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు వారిని ఉపయోగించు కుంటున్నారు వారి భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. పార్టీ అగ్రనాయకుల వివక్ష, వేదింపులు తాళలేక మడకం అయితే పోలీసుల ఎదుట లొంగిపోయాడు. నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ ఆదివాసీ ప్రజలలో ఆదరణ, నమ్మకం కోల్పోయి దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. కాలం చెల్లిన సిద్ధాంతాలతో బలవంతపు వసూళ్లే లక్ష్యంగా పనిచేస్తూ, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని అమాయకపు ఆదివాసీలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇంకా మావోయిస్టు పార్టీలో పనిచేసే చాలా మంది సభ్యులు లొంగిపోవడానికి సిద్ధంగా ఉన్నారు. కానీ మావోయిస్టు పార్టీ నాయకులు పోలీస్ ఇన్ ఫార్మర్ అనే నెపంతో ఎక్కడ చంపుతారో అనే భయంతో

బిక్కు బిక్కుమంటూ పార్టీలోనే గడుపుతున్నారు.

లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునే దళ సభ్యులు వారి కుటుంబ సభ్యుల ద్వారా గానీ, స్వయంగా గానీ తమ దగ్గరలోని పోలీస్ స్టేషన్లో లేదా జిల్లా ఉన్నతాధికారుల వద్ద గానీ సంప్రదించగలరని విజ్ఞప్తి చేస్తున్నాము. లొంగిపోయే దళ సభ్యులకు జీవనోపాధి, పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని రకాల ప్రతి ఫలాలను అందించడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుంది అని తెలిపారు.

# సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడిగా దూడల రమేష్ గౌడ్





సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం

తెలంగాణ రాష్ట్రం, రి.నెం. 769/2018

ఇ.నెం. 12-1-1119/83, లాలగూడ, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.

తేది 03.09.2024

నియామక పత్రం:

సి కే న్యూస్ (సంపత్ ) సెప్టెంబర్ 03:సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా దూడల రమేష్ గౌడ్ నియమించినందుకు సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జక్కె.వీరస్వామి గౌడ్ యాదాద్రి భువనగిరి జిల్లా సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ...యాదాద్రి భువనగిరి జిల్లాలో సర్వాయి పాపన్న మోకు దెబ్బ సంఘాన్ని బలోపేతానికి,గౌడ సమస్యలు పరిష్కరించడంలో తమ వంతుగా కృషి చేస్తానని ఆయన అన్నారు.


# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండలి..






- పారిశుద్ధ్య చర్యలు పక్కాగా నిర్వహించాలి...
- జిల్లా కలక్టరు హనుమంత్ కే.జెండగే

సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 03:సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పారిశుద్ధ్య చర్యలు పక్కాగా నిర్వహించాలని జిల్లా కలక్టరు హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు.మంగళవారం నాడు చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగేడుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు.ఓపి వివరాలను,మందుల స్టాక్,పంపిణీ వివరాలను పరిశీలించారు.సీజనల్ వ్యాధుల పట్ల తీసుకుంటున్న చర్యలను ఆరోగ్య కేంద్రం డాక్టర్ కాటం రాజు ను అడిగి తెలుసుకున్నారు. ఇంటింటి జ్వర సర్వే పక్కాగా చేయాలని,అవసరమైన చోట మెడికల్ క్యాంప్ పెట్టాలని సూచించారు.ఫీవర్ సర్వేలో గుర్తించిన వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్త పరీక్ష చేసి దాని ప్రకారం వైద్య సహాయం అందించాలని, అవసరమైన మందులతో సిద్ధంగా ఉండాలని సూచించారు.దోమల నివారణకు కృషి చేయాలని, నీటి నిల్వ గుంతలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని, ఆయిల్ బాల్స్ వినియోగించాలని, సీజనల్ వ్యాధుల నిర్మూలనకు అవసమైన అన్ని పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరనాయక్, మండల అభివృద్ధి అధికారి కె.ప్రమోద్ కుమార్ కు సూచించారు.అనంతరం దామెర గ్రామ పంచాయితీలో కొత్తగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులను పరిశీలించారు.సాధ్యమైనంత త్వరగా ఆరోగ్య కేంద్ర భవనం పూర్తి చేసి అప్పగించాలని పంచాయితీరాజ్ ఇంజనీరు నితిష్ కు సూచించారు.తదుపరి చింతలగూడెం లోని ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాని సందర్శించారు.పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా చేసిన పనులను పరిశీలించారు.మూడవ తరగతి విద్యార్థులతో ఇంగ్లీషు, లెక్కలు చదివించారు.అనంతరం అంగన్వాడీ కేంద్రంలో బాలింతలు,గర్భిణీలు,పిల్లలు ఎంత మంది వస్తున్నారు అని అడిగి తెలుసుకుని,పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, గుడ్లు, బాలామృతం తనిఖీ చేసి సరఫరా పంపిణీ వివరాలను పరిశీలించారు.పిల్లల బరువు, ఎత్తు చెక్ చేశారు. గర్భిణీలు, బాలింతలు,పిల్లలు మధ్యాహ్నం పూట అంగన్వాడీ కేంద్రాలకు వచ్చి పౌష్టికాహారం తినేలా క్షేత్రస్థాయిలో అవగాహన కలిగించాలని,మాతా శిశు సంరక్షణ,పోషకాహార లోపం వలన కలిగే దుష్పరిమాణాలు,పోషకాహారం తీసుకుంటే కలిగే ఆరోగ్య ఫలితాలను తల్లులకు విపులంగా తెలియచెప్పాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు.



# గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం....

ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజారాం నాయక్



సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 03:ఉన్నత విద్యాశాఖ కమీషనర్ ఆదేశానుసారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆలేరు లో తెలుగు, ఇంగ్లీష్,ఫిజిక్స్ సబ్జెక్టు లకు 2024-25 విద్యా సంవత్సరానికి గాను గెస్ట్ లెక్చరర్లుగా పనిచేయడానికి అర్హులైన వారి నుంచి దరఖా స్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజారాం నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.విద్యారత సంబంధిత సబ్జెక్టులో 55% ఉత్తీర్ణత తో పి.జి.,%ాజ,ా% లకు 50% ఉత్తీర్ణత ఉండాలి.నెట్,సెట్ కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను సెప్టెంబర్ 5 వ తేది 4.30 గంటల లోపు కళాశాలలో సమర్పించలని వారు తెలిపారు...

# ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ సభ్యునిగా ఎన్నికయిన బి రాంసింగ్.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 03,2024 సెప్టెంబరు 1, 2 తేదీలలో మహా రాష్ట్రలోని పూణే నగరంలో జరిగిన భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) జాతీయ 8వ మహాసభలో జాతీయ నూతన కార్యవర్గాన్ని 21 మందితో ఎన్నుకున్నట్లు ఈ కార్యవర్గం లోకి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు కు చెందిన భద్రాద్రి ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి, రాష్ట్ర సహాయ కార్యదర్శి బి రాంసింగ్ ని కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకున్నారు.

ఇల్లందు పట్టణంలో ట్రాలీ డ్రైవర్ గా ఐ ఎఫ్ టి యు లో సభ్యునిగా మొదలుకొని గత 30 సంవత్సరాల నుండి ఐ ఎఫ్ టి యు లో మరియు అనుబంధ టైల్స్ యూనియన్ లో వివిధ కమిటీలో ఉద్యమ బాధ్యతలు నిర్వహిస్తూ, గత కొన్నాళ్ళు గా ఐ ఎఫ్ టి యు లో సంభవించిన వివిధ చీలికల సందర్భం లో వివిధ రంగాల కార్మికులను ముఖ్యంగా పెంకు పరిశ్రమ కార్మికులను విప్లవకర కార్మిక సంఘం ఐ ఎఫ్ టి యు వైపు నిలిచేల ఎంతో కృషి చేశాడు.

# హాస్టల్ గేటు ముందు ధర్నా నిర్వహించిన విద్యార్థినిలు

## నాలుగు రోజులలో సమస్య పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ





**సికే న్యూస్ వేములపల్లి సెప్టెంబర్ 3** :నల్గొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంలో స్థానిక మోడల్ స్కూల్ హాస్టల్ గేటు ముందు హాస్టల్ లో ఉండేటటువంటి విద్యార్థినులు మంగళవారం ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థినిలు తమ డిమాండ్ ను తెలియజేస్తూ మాడుగులపల్లి మండలానికి సంబంధించినటువంటి కస్తూరిబా గాంధీ హాస్టల్ విద్యార్థినిలకు హాస్టల్ వసతి లేకపోవడంతో వారిని కొన్ని రోజుల క్రితం వేములపల్లి మోడల్ స్కూల్ హాస్టల్ కి తరలించడంతో మాకు ఇబ్బందిగా ఉన్నదని గత వారం రోజుల క్రితం ధర్నా నిర్వహిస్తే ధర్నా ప్రాంతానికి చేరుకున్నటువంటి అధికారులు వారం రోజులలో విద్యార్థులను వేరే హాస్టల్ కి తరలిస్తామని లిఖితపూర్వకంగా హామీ ఇచ్చి వారిని ఇంతవరకు తరలించకపోవడంతో విద్యార్థినుల సంఖ్య అధికంగా ఉండడంతో గత రెండు రోజుల క్రితం కురిసినటువంటి వర్షాలతో అంటువ్యాధుల బారిన పడుతున్నామని అన్నారు గేటు ముందు కూర్చున్న విద్యార్థులు తోటి విద్యార్థిని విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను లోనికి రానియ్యకపోవడంతో అక్కడికి చేరుకున్న ఎంఈఓ బాలాజీ నాయక్ ఈ సమస్యకు రెండు రోజులలో పరిష్కారం చూపెడతామని చెప్పిన వినకపోవడంతో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అక్కడికి చేరుకుని విద్యార్థులనులతో మాట్లాడిన ఎమ్మెల్యే విద్యార్థినిలకు సమాధానం చెబుతూ వినాయక చవితి పండుగ వెళ్లిన మరుక్షణమే వారికి వేరే హాస్టల్లో వసతి కల్పించి వారిని తరలిస్తామని హామీ ఇవ్వడంతో శాంతించిన విద్యార్థునులు ధర్నా విరమించుకున్నారు దానితో తోటి విద్యార్థులు క్లాసులకు మరియు ఉపాధ్యాయులు తమ విధులకు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ మరియు విద్యార్థి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## తెలంగాణ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ. ప్రైవేట్ పాఠశాలలకు సెలవు ఉండగా.అంగన్ వాడి.కేంద్రాలకు. సెలవు లేదు




**సీ కే న్యూస్ చేగుంట సెప్టెంబర్ 04 (కొండి శ్రీనివాస్ )** మెదక్ జిల్లాలో పలు మండలాల్లో. మరియు. గ్రామాల్లో ప్రభుత్వం పాఠశాలలకు మరియు ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వం సెలవు ప్రకటించగా.అంగన్వాడి కేంద్రాలకు మాత్రం ఎందుకు సెలవు ఉండదు. అందులో 3.సంవత్సరాల.పిల్లల.నుండి 5సంవత్సరాల. పిల్లలు ఉంటారు మరి. వీరికి.అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు గ్రామాలలో అంగన్వాడి స్కూలు కొన్ని ఓన్ బిల్డింగులు మరియు కొన్ని కిరాయికి ఉన్న ఇండ్లు.లో చితిలావస్థలలో ఉండగా ఎడతెరిపి. వర్షాలు కురువడంతో పిల్లలకు ఏదైనా ప్రమాదం జరిగితే దానికి అధికారులు బాధ్యత వాహించాలి.అంగన్వాడి.టీచర్స్ కు స్కూల్లు తెరిస్తే. వర్షాలతో.బిక్ బిక్ మంటూ అంగవాడి కేంద్రలలో అటు టీచర్స్ పిల్లలు.నాలుగు ఐదు ఏళ్ల పిల్లలు. ఉంటున్నారు.వారికి ఏమన్నా జరగరానిది జరుగుతే దీనికి ఎవరు బాధ్యులు దయచేసి ప్రభుత్వం ఆలోచన చేయాలి అని మనవి చేయుచున్నారు. మెదక్ జిల్లా. టీచర్స్.

## పరిసరాల పరిశుభ్రతతో పలు వ్యాధులు దూరం సిహెచ్ఓ చంద్ర ప్రకాష్



**సీకే న్యూస్ వేములపల్లి సెప్టెంబర్ 3** :పరిసరాల పరిశు భ్రతతో పలు వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండవచ్చని వేములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ చంద్ర ప్రకాష్ అన్నారు. వర్షాకాలం సీజన్లో డెంగ్యూ,మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి విష జ్వరాల బారిన పడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలలో నిలువ నీరు ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వేములపల్లి మండల కేంద్రంలో జ్వరాల బారిన పడిన వారికోసం గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో హెల్త్ క్యాంప్ పెట్టడం జరిగిందనీ. విష జ్వరాలు డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ చికెన్ గున్యా మొదలగు జ్వరాలకు రక్త నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపడం జరిగింది. రిపోర్ట్స్ వచ్చాక వారి ఇండ్లను సందర్శించి మందులు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ వ్యాధులపై తీసుకోవాల్సిన తగు సూచనలు సలహాలు చేశారు.
ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సోమాచారీ, సెకండ్ ఏఎన్ఎం శైలజ, కార్యదర్శి శ్రావణ్ కుమార్, ఆశకార్యకర్తలు విఘ్నేశ్వరి,రాధిక,ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## జనని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీ పరీక్ష....






**-పాల్గొన్న ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాల విద్యార్థులు...**

**సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 03:** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆలేరు పట్టణ కేంద్రంలోని ఎస్ ఆర్ కే వి విద్యాలయం వేదికగా జనని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీ పరీక్ష నిర్వహించగా ఆలేరు పట్టణంలోని ఏకశిల హై స్కూల్,ఎస్ ఆర్ కే వి, ఎవరెస్టు హైస్కూల్ మరియు జిల్లా ప్రజాపరిషత్ హైస్కూల్ నుండి 100 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని తమ తమ ప్రతిభను కనపర్చడం జరిగింది.ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన ఎస్ ఆర్ కే వి కరెస్పాండెంట్ బండిరాజుల శంకర్ మరియు మీడియా మిత్రులకు మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు సంస్థ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనని స్వచ్ఛంద సంస్థ కన్వీనర్ కుంతావత్ కమలాకర్ చైర్మన్ మైదం భాస్కర్,సంస్థ మెంబెర్ జూకంటి సంపత్ మరియు వివిధ స్కూల్స్ ఉపాధ్యాయులు దూడల వెంకటేష్,ఇక్కిరి సిద్దేశ్వర్,సందీప్,తరిగొప్పుల రమేష్ పాల్గొన్నారు...




## మనసున్న మహారాజు మన ఫిరోజ్ భాయ్



- వరద బాధిత ప్రయాణికులకు భోజనం ఏర్పాట్లు.
- సెల్ షాప్ యజమాని ఫిరోజ్ కు పలువురి ప్రశంసలు.

**సీకే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :** ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో టేకులగూడెం వద్ద అంతర్రాష్ట్ర జాతీయ రహదారి వరద నీటితో స్తంభించి పోయింది. రాకపోకలకు అంతరాయం వాటిల్లింది.భారీ నీటి ప్రవాహంతో కనీసం నడవడానికి కూడా వీలులేని పరిస్థితి ఏర్పడింది. ఈ మేరకు జాతీయ రహదారిపై ప్రభుత్వ అధికారులు రాకపోకలు నిలిపి వేసారు. అధికారులు రహదారిపై రాకపోకలు నిలిపివేస్తూ భారీకేట్లు ఏర్పడి చేశారు. రహదారికి ఇరువైపులా వందలాది వాహనాలు ప్రయాణికులు తో నిలిచిపోయాయి. వారికి మంచి నీళ్లు, ఆహారం లేక అల్లాడుతుండగా, పిల్లలు, వృద్దులు,మహిళలు షేషెంట్లు , పడే బాధలు వర్ణాతీతం. వారి బాధలను చూసి చలించి పోయిన మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో ఏ టు, జెడ్. అనే పేరుతో మొబైల్ షాప్ ఏర్పాటు చేసుకొని చిరు వ్యాపారంతో కుటుంబాన్ని పోషించుకుంటున్న, ఫిరోజ్ స్వచ్ఛందంగా ప్రయాణికులకు ఆహారం భోజనం అందించాలని ముందుకు వచ్చారు.
హైదరాబాద్ నుండి భూపాల్ పట్నం వెళ్తున్న సుమారు 70 మంది.ప్రయాణికులు సోమవారం అర్ధరాత్రి నుండి టేకులగూడెం అంతర్రాష్ట్ర రహదారి నీటమునగటంతో, ప్రయాణికులు ఆకలితో మంచినీళ్ళు ఆహారం లేక అలమటించారు. స్థానికుల సమాచారం మేరకు, వారికి మంగళవారం స్వచ్ఛందంగా భోజనం ఇతర సదుపాయాలను కల్పించారు. ఏ టు జెడ్ మొబైల్ షాప్ యజమాని ఫిరోజ్ సేవాదృక్పధానికి ప్రయాణికులు అభినందనలు తెలియజేశారు. రహదారి వరదనీటితో ముంచేసుకోవడంతో రాకపోకలు లేక వాహనాలను నిలిచిపోయిన సుమారు 70 మంది ప్రయాణికులు డ్రైవర్లకు మంచినీళ్లు భోజనం అందించి మానవతా దృక్పథాన్ని చాటిన ఏ టు జెడ్ మొబైల్ షాప్ నిర్వాహకులు ఫిరోజ్ ను పలువురు అభినందించారు. ఆపద సమయంలో తన వంతు బాధ్యతగా, మానవతావాదంతో సహాయ సహకారాలు అందించడం, ప్రతి ఒక్కరి బాధ్యత దానికి నిదర్శనమే వరద బాధిత ప్రయాణికులకు ఆహారం అందించి, తన సేవా దృక్పథాన్ని సమాజానికి తెలియపరచిన, ఏ టు జెడ్ మొబైల్ షాప్ యజమాని ఫిరోజ్ ను మనసున్న మహారాజు అని పలువురు అభినందనలు తెలిపారు.

## మోదుగు ముత్తమ్మ కు ఘణ నివాళులర్పించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి



**సి కే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథిరాం నాయక్ నాయక్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజవర్గం జూలూరుపాడు గ్రామంలో ఎస్సీ కాలనీలో మోదుగు నర్సింహారావు, ప్రసాద్, గోవర్ధన్, తల్లిగారైన (మోదుగు మొత్తమ్మ ) అనారోగ్య కారణం చేత స్వర్గస్తులైనారు విషయం తెలుసుకొని అక్కడికి వెళ్ళి పూలమాలవేసి ఝునివాళులు అర్పించిన లిఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ నున్న రంగారావు, ఉద్యమకారుడు వేల్పుల నర్సింహారావు, నర్వనేని పుల్లారావు,ఎల్లంకి చిన్న నాగేశ్వరావు,పోతురాజు నాగరాజు, మోదుగు రామకృష్ణ, మోదుగు సుగుణ రావు,మిరియాల కిరణ్ కుమార్, కోట కుమార్ బాబు, మోదుగు మణికుమార్ , మంద పెద్ద నరసింహారావు, పోతురాజు నరసింహారావు,మంద దేవేందర్, గ్రామస్తులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల సంక్షేమ పథకాలు ఎత్తివేసే కుట్రను తిప్పికొట్టండి.

- సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జె రమేష్.
- సంక్షేమ పథకాల అమలును ఇన్సురెన్స్ కంపెనీలకు అప్పగించే టెండర్లను రద్దు చేయాలని డిమాండ్.
- లేబర్ ఆఫీస్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 03,**
రాష్ట్రం లో సంక్షేమ బోర్డు ద్వారా అమలవుతున్న పథకాలను ఇన్స్ రెన్స్ కంపెనీలకు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన టెండర్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బిల్డింగ్ మరియు అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు పట్టణ కమిటీ ఆద్వర్యంలో కార్మిక శాఖా అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు జాకీర్ అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ.జె.రమేష్ మాట్లాడుతూ 1996 కేంద్ర చట్టం ద్వారా ఏర్పడిన రాష్ట్ర సంక్షేమ బోర్డు లను నీరు గార్చడానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు కొనసాగింపే రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ బోర్డు ద్వారా అమలు జరుపుతున్న పథకాలను ఇన్స్ రెన్స్ కంపెనీల కు అప్పగించడం తప్ప మరొకటి కాదన్నారు.రాష్ట్రం లో 25 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులుంటే 15 లక్షల మంది కార్మికులను మాత్రమే రెన్యువల్ చేశారని అన్నారు.
సంక్షేమ బోర్డు లో ఉన్న కార్మికుల క్లెయిమ్ లు భారీగా పెండింగ్ లో ఉన్నాయని, వాటికి కేటాయించిన బడ్జెట్ ని రాష్ట్ర ప్రభుత్వం వేరే అభివృద్ధి పనులకు మళ్లించిందని అన్నారు.పెండింగ్ లో క్లెయిమ్ లను పరిష్కరించమని కార్మికులు,యూనియన్ లు డిమాండ్ చేస్తుంటే, వాటిని పరిష్కరించకపోగా, సంక్షేమ బోర్డు ద్వారా అమలు జరుపుతున్న పథకాలను ఇన్స్ రెన్స్ కంపెనీలకు ఇవ్వడం అని అంటే ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పుకోవడం తప్ప మరొకటి కాదన్నారు. సంక్షేమ బోర్డు లోని 1350 కోట్లను దారి మళ్లించి, కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు.సంక్షేమ బోర్డు సలహా మండలిని ఏర్పాటు చేయకుండా,కార్మిక సంఘాల భాగస్వామ్యం చేయకుండా ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని అన్నారు. సంక్షేమ పథకాల అమలు బాధ్యత ఇన్స్ రెన్స్ కంపెనీలకు అప్పగిస్తే చిన్న చిన్న కారణాలతో క్లెయిమ్ లను తిరస్కరించే పరిస్థితి ఉండటమే కాక అడ్డగోలుగా షరతులు పెట్టి కార్మికులకు పథకాలు వర్తించకుండా చేసే పరిస్థితి వస్తుందని అన్నారు సిఐటియు కన్వీనర్ యం.బీ. నర్సారెడ్డి మాట్లాడుతూ సిఐటియు నాయకత్వం లో పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డు ని కాపాడుకోవడానికి సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ప్రమాద మరణం 6 లక్షల 30 వేల రూపాయలు నుండి 5 లక్షలకు తగ్గించే ప్రతిపాదన టెండర్లలో ఉన్నదని,వివాహం,ప్రసూతి,
సహజ మరణం,పెన్షన్,స్కాలర్ షిప్ లు,గృహ వసతి,అడ్డాలలో సౌకర్యాలు కల్పన వంటివి ఎండమావిలాగా మారిపోయే పరిస్థితి వస్తుందని అన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మోటార్ సైకిల్ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం ఇతర పథకాలకు మళ్లించిన సంక్షేమ బోర్డు నిధులు 1350 కోట్లను వెంటనే వెనక్కి తెప్పించాలనిని డిమాండ్ చేశారు.ధర్నా అనంతరం లేబర్ అధికారి ఏసుపాదం కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఏసు పాదం మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి మీ సమస్యలను తీసుకువెళ్ళి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో సీ ఐ టి యు పట్టణ కమిటీ సభ్యులు నకిరి కంతి నాగరాజు,బిల్డింగ్ వర్కర్స్ యునియన్ పెయింటర్స్, చాట్ల శ్రీనివాసరావు దుర్గారావు రాము వేణు జిన్నా రాజు తో పాటు రాడ్ బెండింగ్, మార్బుల్, యూనియన్ నాయకులు.

## జనావాసాల మధ్య "సెల్ టవర్ నిర్మాణం" నిలుపుదల చేయాలి.

- స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు మరియు అధికారులకు కాలనీవాసుల వినతి.
- స్పందించిన ఎమ్మెల్యే, తక్షణమే టవర్ పనులు ఆపాలని అధికారులకు ఆదేశాలు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),సెప్టెంబర్ 03,**
జనావాసాల మధ్య నిర్మించే సెల్ టవర్ ను తక్షణమే నిలుపుదల చేయాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అధికారులను ఆదేశించారు. భద్రాచలం పట్టణంలోని జగదీష్ కాలనీ లో సెల్ టవర్ నిర్మించేందుకు సెల్ కంపెనీ వారు ప్రయత్నించడంతో స్థానిక ప్రజలు సెల్ టవర్ నిర్మాణం ఆపాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు మరియు మండల తహసిల్దారుకు, గ్రామ పంచాయతీ ఈవోకు వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు బాధితుల సమక్షంలోనే గ్రామ పంచాయతీ ఈవో కు ఫోన్ చేసి తక్షణమే సెల్ టవర్ పనులను నిలిపివేయాలని ప్రజల సమ్మతి లేకుండా ఎటువంటి నిర్మాణాలు చేపట్ట వద్దని హెచ్చరించారు.

**ప్రజల అనుమతి లేకుండా సెల్ టవర్ నిర్మాణం చేపట్టవద్దు- సిపిఎం డిమాండ్.**

జగదీష్ కాలనీలో సెల్ టవర్ నిర్మించేందుకు సెల్ కంపెనీ వారు ప్రయత్నిస్తున్నారని, తక్షణం టవర్ నిర్మాణం పనులను నిలిపివేయాలని లేకుంటే ప్రజా ఆందోళన నిర్వహిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు హెచ్చరించారు. స్థానిక ప్రజల సమ్మతి లేకుండా 80 అడుగుల ఎత్తు సెల్ టవర్ నిర్మాణం కు పూనుకోవడం దారుణమని అన్నారు. పేదలు మధ్యతరగతి ప్రజలు నివాసముంటున్న సెల్ టవర్ నిర్మించడం వల్ల సెల్ టవర్ రేడియేషన్ ద్వారా వచ్చే అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. 80 అడుగుల ఎత్తు నిర్మించే సెల్ టవర్ గాలి దుమ్ములకు కూలిపోతే చుట్టూ ఉన్న గృహాలపై పడే ప్రమాదం ఉందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. అందు కోసం స్థానిక ప్రజల అనుమతి లేకుండా సెల్ టవర్ నిర్మాణం చేపట్ట రాదని అన్నారు. స్థానిక ప్రజలకు అండగా నిలబడి పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జగదీష్ కాలనీ ప్రజలు అంబోజిరత్నం, నాగమణి, బోడ మని, గడ్డం శివ, హరీష్, మహేష్, సుశీల, కనక రత్నం, ప్రియాంక, వసంత, ముత్యాలు, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ బాధితులను ఆదుకోండి.

- ఇబ్బందులు పడుతున్న పేదలకు తక్షణ పరిహారం చెల్లించండి .
- వివిధ గ్రామాల్లో ప్రజల గోడు వర్ణాతీతంగా ఉంది.
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ.



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.** మండల పరిధిలో వివిధ గ్రామాల్లో గత ఐదు రోజులు గా కురుస్తున్న వర్షాల కారణంగా సామాన్య పేద ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని కనీసం తలదాచుకోవడానికి ఇల్లు లేక అనే ఇబ్బందులు పడుతున్నారని అనేక ప్రాంతాల్లో పేదలు తమ ఉంటున్న గుడిసెలు మునిగిపోయి అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని గంగారం ,బేతుపల్లి ,చెరుకుపల్లి తుమ్మల నగర్ ,కాకర్లపల్లి ,సిద్ధారం రామానగరం కాలనీ ఇంకా అనేక గ్రామాల్లో వర్షాలు కారణంగా ఉండటానికి ఇల్లు లేక తినటానికి తిండి లేక చేయటానికి పనులు లేక అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా ప్రతి కుటుంబానికి తక్షణ సహాయంగా 10,000 ఆ ర్థిక సహాయం చేయాలని దండు ఆదినారాయణ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు .

సత్తుపల్లి పట్నంలో అనేక ప్రాంతాల్లో ముఖ్యంగా జంగాల కాలనీ వెంగళరావునగర్, ఎన్టీఆర్ కాలనీ ,జవహర్ నగర్ ప్రాంతాల్లో పేదలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే సర్వే చేపట్టి పేదలకు తక్షణం ఆర్థిక సహాయం చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు .

నియోజకవర్గంలో అనేక ప్రాంతాల్లో వాగులు వంకలు పొంగి రైతులు తీవ్రంగా నష్టం జరిగిందని నష్టపోయిన పంట పొలాల అంచనా వేసి వరి పంటకు ఎకరానికి 25 వేల రూపాయలు మిర్చి పత్తి పంటలకు ఎకరానికి 50 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులు అదే విధంగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ రాగమయి దయానంద్ ఇతర అధికార యంత్రాంగం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇంకా అనేక ప్రాంతాల్లో సమస్యలతో సతమవుతున్న ప్రజలను తక్షణ ఆదేశాయం చేయాలని దండు ఆదినారాయణ విజ్ఞప్తి చేశారు.

# ముంపు కాలనీ వాసులు అప్రమత్తంగా ఉండాలి...

- భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వార్.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 03,**భద్రాచలం గోదావరి వరదల కారణంగా ముంపునకు గురయ్యే కాలనీలో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వార్ తెలిపారు. మంగళవారం భద్రాచలం పట్టణంలోని ఏఎంసీ కాలనీ, అశోక్‌నగర్ కొత్తకాలనీలో ఆయన పర్యటించి, వరద ఉధృతి పెరిగే అవకాశం ఉందని, కాలనీలోకి వరద నీరు చేరిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఆయన అన్నారు. గోదావరి వరద నీరు వేగంగా పెరుగుతుందని, కావున ఎవరూ కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే డయల్ 100 కు గాని లేదా 8712682106 నంబర్‌కు కాల్ చేయాలని కాలనీ వాసులకు ఏఎస్పీ అవగాహన కల్పించారు. అనంతరం కరకట్ట వద్ద ఉన్న విస్తా కాంప్లెక్స్ తో పాటు గోదావరి స్నాన ఘట్టాలను ఆయన పరిశీలించి, గోదావరి వరద ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి వరద ఉధృతి వేగంగా పెరుగుతుండడంతో ఎవరినీ గోదావరి నదిలో స్నానం చేసేందుకు అనుమతించ వద్దని అధికారులకు తెలిపారు. అదే విధంగా గోదావరి వరద ఉధృతిని తిలకించేందుకు ఎవరిని అనుమతించ వద్దని టౌన్ పోలీసులను ఆయన ఆదేశించారు.

# చికిత్స పొందుతూ మహిళ మృతి

**సీ కే న్యూస్ చేగుంట సెప్టెంబర్.04 (కొండి శ్రీనివాస్ )**



మెదక్ జిల్లా మాసాయిపేట గ్రామానికి చెందిన గౌరగల్ల పెంటమ్మ భర్త ఎల్లయ్య వయసు 63 సంవత్సరాలు, కులము: ఎస్సీ మాదిగ ఇంట్లో ఒక్కతే ఒంటరిగా ఉన్నందున జీవితంపై విరక్తి మనస్థాపకులు తేదీ 31/08/2024 నాడు సాయంత్రం నాలుగు గంటల సమయంలో తన ఇంట్లో ఉన్న గుర్తు తెలియని పురుగుల మందు తాగినందున చికిత్స గురించి గాంధీ హాస్పిటల్ సికింద్రాబాద్ తీసుకొని వెళ్లగా చికిత్స పొందుతుంది ఈరోజు తేదీ 03/09/2024 నాడు తెల్లవారుజామున 5:30 నిమిషాల సమయంలో గాంధీ హాస్పిటల్ లో చనిపోయినది అని కుమారు అశోక్ ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినారు

# ఏ ఒక్క రైతుకు కూడా అన్యాయం జరగకుండా చూడాలి.

- ప్రజలకు అందుబాటులో ఉండాలి.
- అధికారులతో సమీక్షా సమావేశం లో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారీ వానలు, వరదలపై మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నియోజకవర్గ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో 3,4 రోజులుగా కురుస్తున్న వర్షాల వలన కలిగిన నష్టం తీసుకోవలసిన చర్యల గురించి అధికారులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.

నియోజకవర్గంలోని చెరువులు,వాగులు కుంటలు వాటి నీటి మట్టం, గండి పడిన , అలుగు పడిన చెరువుల గురించి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులను అడిగి తెలుసుకుని, ఎటువంటి ప్రమాదం జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వారికి తెలియజేసారు.అలాగే అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ అధికారులను పంట నష్టం గురించి అడిగి తెలుసుకుని పంట నష్టం వివరాలు అంచనా వేయాలని ఏ ఒక్క రైతుకు కూడా అన్యాయం జరగకుండా చూడాలని ఆదేశించారు.

అదేవిధంగా విద్యుత్ డిపార్ట్మెంట్ అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ 3,4 రోజులు ఎక్కడెక్కడ విద్యుత్ అంతరాయం జరిగిందని తీసుకున్న చర్యల గురించి ,తీసుకోవలసిన జాగ్రత్తలు,పనుల గురించి అడిగి తెలుసుకున్నారు.

ప్రతి ఒక్క అధికారి క్షేత్ర స్థాయిలో పనిచేయాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని , చేయవలసిన పనులు గురించి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని చూసించారు.

ఈ సమావేశంలో ఎమ్ పీ డి ఓ,సత్తుపల్లి నియోజకవర్గ 5 మండలాలకు చెందిన ఎమ్ పీ ఓ , ఎమ్ ఆర్ ఓ, అర్ ఐ లు, అగ్రికల్చర్ ఏ డి ఏ ఓ లు కరెంట్ డిపార్ట్మెంట్ ఏ డీ,డీ ఈ , ఏ ఈ, ఆర్టీకల్చర్ ఏ ఈ, లు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు హాజరైనారు.

# రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ విజేతలను అభినందించిన భద్రాచలం మిమ్స్ డాక్టర్లు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 03,** హైదరాబాదులో జరిగిన రాష్ట్ర స్థాయి తెలంగాణ బెంచ్ ప్రెస్ ఛాంపియన్షిప్ పోటీలలో భద్రాచలం సిటీస్టైల్ జిమ్ కు చెందిన క్రీడాకారులకు, 5 బంగారు పతకాలు, 2 కాంస్య పతకాలు, సాధించగా వారిని ఈరోజు భద్రాచలం మిమ్స్ హాస్పటల్ కు చెందిన డాక్టర్ గురుతేజ, ( ఆర్థోపెడిక్ ) డాక్టర్ బాలా ( ఎండి జనరల్) ఇద్దరూ సిటీ స్టైల్ జిమ్ లో పతకాలు సాధించిన విజేతలను, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మిమ్స్ డాక్టర్స్ మాట్లాడుతూ, వచ్చే నెలలో గోవాలో జరిగే జాతీయస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో రాణించి భద్రాచలానికి మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కి, క్రీడా పరంగా మంచి పేరు తీసుకురావాలని, విజేతలకు సూచించారు. ఈ విజయానికి కారణమైన సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి నీ మిమ్స్ డాక్టర్లు ప్రత్యేకంగా అభినందించారు.

# యువ శాస్త్రవేత్త అశ్విని కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి

**గోర్ బంజారా పోరాట సమితి జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ నాయక్**

**సికే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- ఈరోజు కొత్తగూడెంలో జరిగిన సమావేశంలో భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు కంటెస్టెడ్ ఎమ్మెల్యే భానోత్ దుర్గాప్రసాద్ నాయక్, మాట్లాడుతూ భారీ వర్షం వరదలతో మరిపెడ వద్ద కారు కొట్టుకుపోయి అకాల మరణం చెందిన వ్యవసాయ యువ శాస్త్రవేత్త నునవత్ అశ్విని కుటుంబానికి ప్రభుత్వం ఒక కోటి రూపాయలు ఎక్స్ గేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆమె అంచెలు అంచెలుగా ఎదుగుతున్న తోరణం లో తండ్రి మోతిలాల్ తో సహా వరదల్లో కొట్టుకుపోయి చనిపోవడం బాధాకరమని ఎక్స్ గే షియా తో పాటు వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా లక్ష్మీదేవి పల్లి మండల్ అధ్యక్షులు వెంకటేష్ నాయక్, సురేష్ నాయక్, రాంబాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మా టీచర్ మాకు కావాలి మా టీచర్ ను ఇక్కడి నుంచి పంపము




**పలమనేరు సెప్టెంబర్ 3 సి కె న్యూస్:**ప్లీజ్ ఇక్కడ నుండి వెళ్ళకండి మేడం అంటూ చిన్నారుల కన్నీళ్లు... ఆ మాటలకు ఆ టీచర్ కన్నీళ్లు మాకు ఆ పంతులమ్మే కావాలి అంటూ పిల్లలతో కలిసి తల్లిదండ్రులు నిరసన

ఈ ఘటన చిత్తూరు జిల్లాలో చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే

చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలం కీలపట్ల పంచాయతీ మరియు గ్రామం నందు మండల ప్రజా పరిషత్ పాఠశాలలో నలుగురు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్కూల్లోని విద్యార్థులు తగ్గడంతో టీచర్లను ఇతర ప్రాంతాలకు ప్రభుత్వం బదిలీ చేసింది. అక్కడ పాఠాలు చెబుతున్న తేజోవతి అనే టీచర్ బదిలీల్లో భాగంగా వెళ్ళిపోతుంటే, ప్లీజ్ మేడం మీరు వెళ్ళకండి ఇక్కడే ఉండండి అంటూ కళ్ళల్లో ధారాపాతంగా కారుతున్న కన్నీళ్లతో ప్రాదేయపడ్డారు అమాయకత్వంగా చిన్నారుల పిలుపులకు టీచర్ కూడా కళ్ళలో నీళ్లు పెట్టుకున్నారు ఆ దృశ్యాలను చూసిన విద్యార్థుల తల్లిదండ్రులు కన్నీళ్లు పెట్టుకుంటూ ఇక్కడున్న టీచర్లను బదిలీ చేయవద్దు ఇక్కడే ఉంచండి అంటూ నిరసనకు దిగారు

దీంతో సమాచారం అందుకున్న ఎంఈఓ వేణుగోపాల్ ఘటన ప్రాంతానికి చేరుకొని వారి డిమాండ్లను డీఈవో దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

పాఠశాల ఉపాధ్యాయురాలు తేజోవతి మాట్లాడుతూ..

విద్యార్థులు ఉపాధ్యాయులు అనేమాటేగాని ఇక్కడున్న పిల్లలతో ఒక కుటుంబం లాగా అటాచ్మెంట్ ఉంది ఈ పాఠశాలకు ఏ ఉపాధ్యాయులు వచ్చినా కూడా చదువు చెప్తారు అని చెప్తుండగా విద్యార్థులంతా కూడా మరోసారి ఏడుపులంకించుకున్నారు.

ఈ దృశ్యాలను చిత్రీకరిస్తుండగా విలేకరులు కూడా భావోద్వేగానికి గురయ్యారు

# మాజీ మంత్రివర్యుల పై జరిగిన దాడి హేయమైన చర్య...

- వరద బాధితుల సహాయం కోసం వస్తే బురద రాజకీయాలు చేస్తున్న అధికార పార్టీ..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 03,**ఖమ్మం మున్నేరు వరదల సందర్భంగా నష్టపోయిన ప్రజలను సర్వం కోల్పోయిన బాధితులను ఆదుకోవడానికి నిత్యవసర వస్తువులు అందించడానికి జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి విచ్చేసిన మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు. పువ్వాడ అజయ్ కుమార్ .సబితా ఇంద్రారెడ్డి. జగదీశ్ రెడ్డి కారుపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాళ్ల దాడి చేయడానికి బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్ తీవ్రంగా ఖండించారు...

ప్రజా పాలన అని చెప్పుకుంటూ తెలంగాణ రాష్ట్రంలో ప్రశ్నించే వారి పై రాష్ట్రంలో ఎప్పుడు ఏదో ఒకచోట దాడులు జరుగుతూనే ఉన్నాయని వరదలు సర్వం కోల్పోయిన బాధితుల పరామర్శించడానికి వస్తే బిఆర్ఎస్ అగ్ర నాయకులపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దాడి చేయడం చూస్తుంటే వరదను అడ్డం పెట్టుకొని బురద రాజకీయాలు కాంగ్రెస్ పార్టీ చేస్తుందని ఈ సందర్భంగా ఆరోపించారు..

మాజీ మంత్రివర్యులు పై జరిగిన దాడిని ప్రజా స్వామ్యంలో ఖండించాలని దాడి చేసిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవాలని సందర్భంగా డిమాండ్ చేశారు..

# మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.



**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట సి కె న్యూస్ సెప్టెంబర్ 3:**ఈ నెల 7 న వినాయక చతుర్థి పండుగ సందర్భంగా యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ ప్రాంగణం లో పోలీస్ ఆధికారులు గణేష్ ఉత్సవ కమిటీల అధ్యక్షులతో ఈ రాజు సమావేశం నర్వహించారు. గణేష్ విగ్రహాల వద్ద తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యలను వివ రించారు. నిర్వాహకులు గణేష్ మండపాల వద్ద సిసీ కి మెరాలు ఏర్పాటు చే యాలని సూచించారు.

# నాయకన్ గూడెం అంగన్వాడి సెంటర్ ను తనిఖీ చేసిన సూపర్వైజర్ ఉమా





**సి కె న్యూస్:**ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలో వరద ఉధృతి ఎక్కువగా ఉండడంతో వరద ప్రభావిత ప్రాంతాల్లో అంగన్వాడీ టీచర్లు అప్రమత్తంగా ఉండి గర్భిణీ బాలింతలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారికి కావాల్సిన పౌష్టికాహారం మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలని సూపర్వైజర్ ఉమా అంగన్వాడి టీచర్లకు సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో వ్యాధులు ప్రబలకుండా ఉండడం కోసం తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక ఏఎన్ఎంలు హెల్త్ వర్కర్లు సూచించిన విదంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎటువంటి అవసరం కలిగిన తమకు వెంటనే తెలియజేయాలని చిన్నపిల్లలకు గర్భిణీ స్త్రీలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని కోరారు

# యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు










- ముందస్తు చర్యల వల్ల మూడు వేల మందిని రక్షించాం
- రాష్ట్ర వ్యాప్తంగా 133 పునరావాస కేంద్రాలు
- వరద ప్రాంతాలల్లో ఆహారం, త్రాగునీరుకు ఏలోటు రావద్దు
- రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**తిరుమలయపాలెం / ఖమ్మం రూరల్ :** కష్ట కాలంలో ఉన్న ప్రజలను కాపాడుకునేందుకు వరద ప్రభావిత ప్రాంతాలల్లో యుద్ద ప్రాతిపదికన పునరుద్దరణ పనులు చేపట్టాలని రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో వర్షాలు, వరదలు సహాయక చర్యలపై ఒకవైపు తన నియోజక వర్గం పాలేరులో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ బాధితులకు భరోసా కల్పిస్తూనే మరోవైపు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పరిస్థితులను మంగళవారం ఆయా జిల్లా కలెక్టర్లతో టెలిఫోన్ లో సమీక్షించారు. పాలేరు నియోజక వర్గంలోని ఖమ్మం రూరల్, తిరుమలయపాలెం మండలాలల్లో పర్యటించారు. గంట గంటకు హైదరాబాద్ లోని విపత్తుల నిర్వహణ విభాగం అధికారులతో మాట్లాడుతూ అప్రమత్తం చేస్తూ వారికి ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీచేస్తున్నారు. వరద ప్రభావిత ప్రాంతాలల్లో నెలకొన్న పరిస్థితులకు అనుగుణంగా సహాయక చర్యలు కొనసాగించాలని మంత్రి గారు అధికారులను ఆదేశించారు. విపత్తుల నిర్వహణ విభాగంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు వస్తున్న ఫిర్యాదులు తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగితెలుసుకున్నారు. పంట నష్టం, ఆస్తి నష్టం వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని పూర్తి వివరాలను జిల్లాల నుంచి తెప్పించుకోవాలని సూచించారు.

ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం రాష్ట్రంలో 117 గ్రామాలలో 67 వేల మంది భారీ వర్షాలు, వరదల వల్ల ప్రభావితమయ్యారని, ఇందులో ఒక ఖమ్మం జిల్లాలోనే 49 వేల మంది ఉన్నారని తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 133 పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేసి 10,538 మందిని తరలించడం జరిగిందని తెలిపారు. తమ ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యలవల్ల 3039 మందిని రక్షించుకోగలిగామని తెలిపారు. ప్రాథమిక అంచనా ప్రకారం ఇప్పటి వరకు 44 ఇండ్లు పూర్తిగా దెబ్బతినగా 600 ఇండ్లవరకు పాక్షికంగా దెబ్బతిన్నాయని తెలిపారు. అయితే ఇండ్లు పూర్తిగా కోల్పోయిన వారికి కొత్తగా మంజూరుచేయాలని, పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లకు మరమ్మతులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 51 బ్రిడ్జిలు, 249 కల్వర్ట్స్, 166 ట్యాంక్ లు దెబ్బతిన్నాయని, 13,342 జీవాలు మృతి చెందాయని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాలల్లో ఆహారం త్రాగునీరుకు ఏలోటు లేకుండా అందించాలని ఆదేశించారు. వరద భాదితులు ఎదురు చూడవలసిన పరిస్థితులు కల్పించకుండా సమహాయానికి ఆహారాన్ని అందించాలన్నారు.

వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో అసలైన సవాలు ఇప్పుడు ఎదురవుతుందని మానవీయ కోణంలో సహాయ చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా వృద్దులు, గర్భిణీలు, పసిపిల్లలు, దివ్యాంగుల విషయములో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మరికొన్ని రోజులు ఇదేవిధంగా అప్రమత్తంగా ఉండాలని, నష్ట పోయిన వారందరిని ఆదుకొంటూ కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలవాలని అన్నారు. ప్రతీ ఒక్కరూ మళ్లీ సాధారణ జీవితం గడిపేలా చరవేగంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాలు తగ్గడంతో వరదలు తగ్గుముఖం పట్టి బురదమయమైన ప్రాంతాలల్లో అంటువ్యాదులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.

## నే త్ర పర్వంగా వెండి జోడు సేవోత్సవం



**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట సి కె న్యూస్ సెప్టెంబర్ 3** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో సంప్రదాయరీతిలో మంగళవారం అలంకార వెండి జోడు సేవలు నేత్ర పర్వంగా కొన సాగాయి. ఆలయ అర్చకులు అలంకారమూర్తులను నూతన వస్త్రాలు పువ్వులతో అలంకరించి సేవ పీఠంపై అధిష్టింపజే సి వేద మంత్రోచ్చరణలు. మంగళ వాయిద్యాల నడుమ వెండి జూడు సేవ పురవీధుల గుండా నిర్వ హించారు. భక్తులు మంగ ళహారతులు సేవ ముందు నడిచి. స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## మృతురాలి కుటుంబానికి అండగ ఉంటాం.

**టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), సెప్టెంబర్ 03,** పాల్వంచ మండలం సంగం గ్రామానికి చెందిన గృహిణి రాధను ఆమె భర్త ఐతం రాము దారుణంగా చంపేయడం అత్యంత బాధాకరమని సదరు వ్యక్తిని కఠినంగా శిక్షించి మృతురాలి కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇచ్చారు. త్వరితగతిన హంతకుడిని పట్టుకోవాలని పోలీస్ అధికారులతో అన్నారు. ఆసుపత్రి వద్ద మృతురాలి బంధువులను ఓదార్చి పోస్ట్ మార్టం అయ్యే వరకు అక్కడే ఉన్నారు. ఆయన వెంట జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మెంటం రాము, బొబ్బల వెంకట్, గ్రామస్తులు ఉన్నారు.

## బియ్యం, సరుకులు అందజేసి.. ప్రజలకు బాసటగా నిలిచి

**కస్నాతండా, వాల్యాతండాల్లో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి విస్తృత పర్యటన**

**వరదలకు ధ్వంసమైన ములకలపల్లి బ్రిడ్జి, దెబ్బతిన్న పంటల పరిశీలన**



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం రూరల్:** ఇటీవలి వరదలతో ఆకేరు ఉప్పొంగి.. ఇళ్లలోకి వరద చేరగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం ఆయా ప్రాంతాల్లో పర్యటించారు. రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబుతో కలిసి కస్నాతండా, వాల్యాతండా ల్లో ఇంటింటికీ వెళ్లి.. పరిస్థితిని తెలుకున్నారు. ప్రజలకు బియ్యం, నిత్యావసర సరుకులు అందజేసి బాసటగా నిలిచారు. పలుచోట్ల బాధితులకు భోజనాలు అందజేశారు. ఆకేరు ఉధృతి ఒక్కసారిగా పెరిగి.. వరద ముంచెత్తిందని, కట్టు బట్టలతో బయట పడ్డామని స్థానికులు వివరించారు. ఈ సదంంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ..ధైర్యంగా ఉండాలని, అన్ని రకాలుగా అండగా ఉంటామని అభయమిచ్చారు. వాల్యాతండా వద్ద కొట్టుకుపోయిన బ్రిడ్జిని, దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ప్రభుత్వ పరంగా పూర్తి సహకారం అందిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ జిల్లా నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, కొప్పుల చంద్రశేఖర్, యువజన నేత ఉత్తేజ్ నాయక్, పాపా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన

- నాయకన్ గూడెంలో యాకుబ్ కుటుంబానికి పరామర్శ
- బుద్ధారంలో బ్రిడ్జి, రోడ్డు మరమ్మత్తుల కోసం ఆర్ అండ్ బి ఎస్ఈకి వినతి
- ఖమ్మం రూరల్ లోనూ బాధిత కుటుంబాలకు భరోసా





**సికె న్యూస్ ప్రతినిధి పాలేరు :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలో మంగళవారం పర్యటించారు. భారీ వర్షాలకు అతలాకుతలమైన గ్రామాలను సందర్శించారు. కూసుమంచి మండలంలో నాయకన్ గూడెం, నర్సింహుల గూడెం, పెరిక సింగారం, కూసుమంచి గ్రామాలను, నేలకొండపల్లి మండలంలో బుద్ధారం, కట్టుకాచారం గ్రామాలను, ఖమ్మం రూరల్ మండలంలో జలగంనగర్, కరుణగిరి పరిసరా ప్రాంతాలను సందర్శించారు. వరద బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాయకన్ గూడెంలో వరదల్లో కొట్టుకుని పోయిన యాకుబ్ కుటుంబాన్ని పరామర్శించారు. అతని భార్య ఆచూకీని వీలైనంత త్వరగా గుర్తించాలని అధికారులను కోరారు. నేలకొండపల్లి బుద్ధారంలో వర్షాలకు కొట్టుకుని పోయిన బ్రిడ్జి, రోడ్డు పనులను వీలైనంత త్వరగా మరమ్మత్తులు చేయించాలని ఫోన్ ద్వారా కోరారు. కట్టుకాచారంలో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని విద్యుత్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ముఖ్య కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నెరు వరద బాధితుల సహాయక చర్యలు కోసం 10 లక్షల రూపాయల చెక్కును విరాళంగా అందజేసిన ఖమ్మం గ్రానైట్ అసోసియేషన్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం** లిమున్నెరు వరద బాధితుల సహాయక చర్యలు కోసం జిల్లా కలెక్టర్ కి 10 లక్షల రూపాయల చెక్కును విరాళంగా అందజేసిన ఖమ్మం గ్రానైట్ అసోసియేషన్. వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కి మున్నేరు వరద బాదితుల సహాయక చర్యల కోసం ఖమ్మం గ్రానైట్ అసోసియేషన్ వారు 10లక్షల చెక్కును విరాళంగా అందజేశారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,సాధు రమేష్ రెడ్డి,గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల వెంకటరమణ,నల్ల శ్రీనివాస్ రెడ్డి,దొడ్డ రాకేష్,ఆకుల నాగేశ్వరావు రియాజ్,వాసు లల్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు..

## వరద ముంపు ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షిస్తున్న ఖమ్మం ఎంపీ

**ఉదయం నుంచి రాత్రి దాకా నగరం, ఖమ్మం రూరల్ మండలాల్లో విస్తృత పర్యటన**

**కలెక్టర్, సీపీ, అగ్నిమాపక శాఖ డీజీలతో మాట్లాడి పలు సూచనలు**

**ఎంపీ చొరవతో ఫైరింజన్ల ద్వారా అనేక ప్రాంతాల్లో బురద తొలగింపు చర్యలు షురూ**





ఖమ్మం: జిల్లా ఎంపీ రామసహాయం రఘురా%శీ% రెడ్డి వరద ముంపు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటిస్తూ సహాయక చర్యలను ముమ్మర%శీ% చేయిస్తున్నారు. మంగళవారం రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు తో కలిసి ఉదయం నగరంలోని కవిరాజ్ నగర్ లో ఇంటింటికీ తిరిగి వారి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. వీధుల్లో, ఇళ్ల ఆవరణలో బురద పేరుకుపోయి ఇబ్బంది పడుతున్నామని స్థానికులు తెలపగా.. వెంటనే అగ్నిమాపక శాఖ డీజీ వై. నాగిరెడ్డి తో ఫోన్లో మాట్లాడి ఫైరింజన్ల ద్వారా.. బురద తొలగింపు పనులు చేయించాలని సూచించారు. దీంతో వెనువెంటనే ఫైరింజన్లు అక్కడికి చేరుకోగా .. సిబ్బంది పనులు మొదలెట్టారు. జలగ%శీ%నగర్, తదితర ప్రాంతాల్లో కూడా ఈ మేరకు బురద తొలగింపు కొనసాగుతోంది. ఆ తర్వాత కలెక్టర్ ముజమ్మీల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో స్వయంగా మాట్లాడి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకు%శీ%డా సహాయక చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. అవసరమైతే వరద ప్రభావం లేని ప్రాంతాల నుంచి పారిశుధ్య సిబ్బంది, చెత్త తరలింపు వాహనాలు, వాటర్ ట్యా%శీ%కులు రప్పించాలని ఆదేశించారు.

ఖమ్మం రూరల్ మండలంలో..: కస్నా తండా, వాల్యా తండా, తీర్థాల లలో పర్యటించారు. బురదలోనే ఇంటింటికీ తిరిగి.. పరిస్థితి తెలుసుకున్నారు. వరద బాధితులకు బియ్యం, నిత్యావసర సరుకులు అందజేసారు. అండగా ఉంటామని అభయం ఇచ్చారు. వరద ఉధృతికి కొట్టుకుపోయిన ములకలపల్లి వంతెన, దెబ్బతిన్న పంటలను స్థానిక రైతులతో కలిసి పరిశీలించారు.

విపక్షాల వ్యాఖ్యలు సరికాదు

ఒక్కసారిగా వరద పెరిగి మున్నేరు, ఆకేరు, పాలేరు పొంగిపొర్లగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పరీవాహక ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టి%శీ%దని ఎంపీ రామసహాయం రఘురా%శీ% రెడ్డి అన్నారు. జిల్లా మంత్రులు, తాను, అధికార యంత్రాంగం అంతా.. నిరంతరం వరద బాధితుల కోసం శ్రమించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కూడా వచ్చి క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారని గుర్తుచేశారు. ఇలాంటి సమయంలో కేవలం రాజకీయ లబ్ధి కోసమే విపక్షాల వారు.. తప్పుడు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని అన్నారు.

ఈ కార్యక్రమాల్లో..: కాంగ్రెస్ జిల్లా నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, కొప్పుల చంద్రశేఖర్, యువజన నేత ఉత్తేజ్ నాయక్, మద్ది కిషోర్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సహాయక చర్యలు ముమ్మరం చేయండి

**కలెక్టర్ కు సూచించిన ఎంపీ రఘురాం రెడ్డి**

**కవిరాజ్ నగర్ లో పర్యటన**



**సికె న్యూస్ ప్రతినిధిఖమ్మం:** వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి కలెక్టర్ ముజమ్మీల్ ఖాన్ కు సూచించారు. రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు తో కలిసి మంగళవారం నగరంలోని 47వ డివిజన్ కవిరాజ్ నగర్ లో విస్తృతంగా పర్యటించారు. బురదలోనే ఇంటింటికీ తిరిగి వరద బాధితులను పరామర్శించారు. సమాచారం తెలుసుకున్న కలెక్టర్ ఆ ప్రాంతానికి వచ్చి ఎంపీ ని కలవగా.. ఫైరింజన్ ల ద్వారా వీధుల్లో బురదను శుభ్రం చేయి%శీ%చాలాని సూచించారు. తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. నిరంతరం క్షేత్ర స్థాయి సిబ్బందిని అప్రమత్తం చేసి..ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, యువజన నాయకుడు ఉత్తేజ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సీఎం రిలీఫ్ ఫండ్స్ కు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిన డా. పీటర్ నాయక్ లకావత్



ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రానికి చెందిన డా. పీటర్ నాయక్ లకావత్ మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రాష్ట్ర వ్యాప్తంగా పలు చెరువులు, కాలువలు, వాగులు నిండిపోవడంతో అనేక చోట్ల చెరువులకు, కాలువలకు గండిపడి మరికొన్ని చోట్ల కాలువ కట్టలు తెగిపోవడంతో పలు గ్రామాలలో ప్రజలు భయభ్రాంతులకు గురై ఊర్లకు ఊళ్ళు కాళీచేసి అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని కేవలం కట్టుబట్టలతో పరుగులు దీసిన విషయం నన్ను కలిచివేసింది అని డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ పేర్కొన్నారు. ఈ పరిస్థితి రెండు తెలుగు రాష్ట్రాల్లో మెట్టుకు మన తెలుగు ప్రజలు చాలా బాధపడ్డారు. ఈ నేపథ్యంలో పలుచోట్లా అనేకులు ప్రకృతి తాకిడికి ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధికి ఐదు వేల రూపాయలు డాక్టర్. పీటర్ నాయక్ అందజేసినట్లు ప్రజలు కూడా సామాజిక స్పృహకలిగి వరద బాధితులకు తమవంతు సహాయాన్ని రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కష్టాల్లో ఉన్నా వరద బాధితులను ఆదుకోవాలని తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా ప్రజలకు పిలుపునిచ్చారు... ఇప్పటికే స్పందించిన పలు స్వచ్చంద సంస్థలను మరియు పలువురినిబట్టి హర్షం వ్యక్తం చేస్తూ, వారందరిని అభినందించారు. ఇంకా పలువురు సెలబ్రిటీస్ మరియు వ్యాపారావేతలు ముందుకొచ్చి ప్రజలను ఆదుకోవాలని వారు పేర్కొన్నారు...

# వరద ప్రభావిత బాధితులకు బి ఆర్ యస్ నేతల పరామర్శ

## మాజీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే లు, ఎంఎల్సీ లు, మాజీ ఎమ్మెల్యే లతో కలసి ఖమ్మం వరద ప్రభావిత బాధితులకు మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పరామర్శ



బీ.ఆర్.యస్ పార్టీ నాయకులు మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్, సబితా ఇంద్రారెడ్డి, గుంటగుండ్ల జగదీష్ రెడ్డి, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సహ పలువురు ఎమ్మెల్యేలు, ఎంఎల్సీ లు, మాజీ ఎమ్మెల్యే లతో కలసి బీ.ఆర్.యస్ మాజీ లోక్ సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మంగళవారం నాడు మున్నేరు వరద ముంపు ప్రాంత బాధితులను పరామర్శించారు. ముందుగా కరుణగిరి ఎదురుగా సాయికృష్ణ నగర్, రాజీవ్ గృహకల్ప, ఆ తర్వాత వెంకటేశ్వర నగర్,జూబ్లీ క్లబ్ వెనుక ప్రాంతం, బొక్కలగడ్డ తదితర ప్రాంతాల్లో కాలినడకన తిరుగుతూ బాధితులను పరామర్శించారు అలానే రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సమకూర్చిన నిత్యావసరాలను బాధితులకు అందించి తమ పార్టీ అండగా ఉంటదని భరోసానిస్తూ పుట్టెడు దుఃఖంతో ఉన్న వారిని ఓదార్చారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో పాల్గొని మాట్లాడారు

ఈ పర్యటన లో ఎమ్మెల్సీలు రవీందర్ రావు, శంభీపూర్ రాజు, ఎమ్మెల్యేలు కే.పీ.వివేకానంద, పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, కొండబాల కోటేశ్వరరావు, జేడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్, గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ దిండిగల రాజేందర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సహ పలువురు ఉన్నారు

# బీఆర్ఎస్ ప్రముఖులపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోండి

**ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రి పువ్వాడతో కలిసి పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు**



బీఆర్ఎస్ ప్రముఖులపై దాడికి పాల్పడిన అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవలసిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, బానోతు మదన్ లాల్, మాజీ జేడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్ తదితరులు ఖమ్మం నగర పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కు ఫిర్యాదు చేశారులిమాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, గుంటకండ్ల జగదీష్ రెడ్డి,సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావులు మున్నేరు ముంపు బాధితులను పరామర్శిస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు రాళ్లతో దాడికి దిగడంతో సంతోష్ రెడ్డి అనే బీఆర్ఎస్ నాయకుడు తీవ్రంగా గాయపడడాన్ని సీపీ సునీల్ దత్ కు పువ్వాడ అజయ్ కుమార్ వివరించారులిదాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ బీఆర్ఎస్ ప్రముఖులు సీపీకి వినతిపత్రం సమర్పించారు

# వరద బాధితుల కోసం నిత్యావసర సరుకులు, బట్టలు, దుప్పట్లు అందించేందుకు ఏర్పాట్లు



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం : ఖమ్మం నగర కార్పోరేషన్ కార్యాలయంలో మున్నేరు వరద బాధితులకు కోసం నిత్యావసర సరుకులు, బట్టలు, దుప్పట్లు అందించేందుకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశం నిర్వహించారు. వరద సహాయక చర్యలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. సహాయక చర్యలను ముమ్మరంగా చేపట్టాలన్ని ఆదేశించారు. అదనపు శానిటేషన్ సిబ్బందిని ఏర్పాటు చేసి బురదను తొలగించాలని సూచించారు. అధికారులు వారికి కేటాయించిన విధులను సమర్ధవంతగా నిర్వహించాలని తెలిపారు. స్థానిక ప్రజలకు తాగునీరు, బోజనంతో పాటు ప్రత్యేకంగా పాలు అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, డి.ఆర్.డి.ఏ, సన్యాసయ్య, రాయల నాగేశ్వరరావు, కమర్తపు మురళీ అధికారులు, తదితరులు ఉన్నారు.

# వరదల కారణంగా దెబ్బతిన్న రహదారులు, నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చేయాలి



ఖమ్మం, సెప్టెంబర్ 3: భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న రహదారులు, నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఖమ్మం శ్రీ శ్రీ సర్కిల్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి అధికారులతో పాలేరు నియోజకవర్గంలో భారీ వర్షాలు, వరదల నష్టం పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్ రోడ్లు, కల్వర్టులు ఎక్కడెక్కడ దెబ్బతిన్నవి, పునరుద్ధరణ కు ఖర్చు తో సహా నివేదిక సమర్పించాలని, పనులు 5 రోజుల్లోగా పూర్తి చేయాలన్నారు. విద్యుత్ శాఖకు సంబంధించి చాలా చోట్ల దెబ్బతిన్నాయన్నారు. రాకాశితండా మినహా అన్నిచోట్ల విద్యుత్ పునరుద్ధరణ చేసినట్లు, రాకాశితండా నేటి సాయంత్రం లోగా విద్యుత్ పునరుద్ధరణ పూర్తి చేస్తామన్నారు. సబ్ స్టేషన్లు ట్రాన్స్ఫార్మర్స్, లైన్, విద్యుత్ స్తంభాలు, క్రొత్త కనెక్షన్లు వారంలోగా పూర్తి చేయాలన్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్ దెబ్బతిని త్రాగునీటి సరఫరా లేని చోట, 10 రోజుల్లో చర్యలు చేపట్టి, త్రాగునీరు అందించాలన్నారు. నియోజకవర్గంలో 27 చోట్ల చెరువులు, కాల్వలు తెగడం జరిగినట్లు, యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి ఈ సీజన్ లో సాగు నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయానికి సంబంధించి పంట నష్టం ను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి, వాస్తవ నివేదిక సమర్పించాలన్నారు. దెబ్బతిన్న ఇండ్ల, ఆస్తుల సర్వే చేపట్టి వెంటనే పరిహారం అందజేతకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మొత్తం ప్రక్రియ త్వరితగతిన పూర్తి కి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ఈ సమీక్ష లో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ మువ్వా విజయ్ బాబు, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చెరువుల పునరుద్ధరణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు









- హుజుర్నగర్ నియోజకవర్గంలో అత్యధిక వర్షపాతం నమోదు
- ముంపుకు గురయిన పంటలకు నష్టపరిహారం
- రైతాంగానికి ప్రభుత్వం అండగా ఉంటుంది
- పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లకు పదివేల నష్టపరిహారం
- పూర్తిగా ధ్వంసం ఆయిన ఇళ్ళకు ఇందిరమ్మ పథకంలో పక్కా ఇళ్లు
- మృతి చెందిన పశువులకు 50 వేలు
- ఈ విపత్తులో దురదృష్టవశాత్తు వశాత్తు మరణించిన కుటుంబాలకు ఐదు లక్షలు
- ప్రకృతి సృష్టించిన బీభత్సం ఇది
- ఏ ఒక్కరూ మనో ధైర్యం కోల్పోవొద్దు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య సెప్టెంబర్ 03** ప్రకృతి సృష్టించిన బీభత్సంతో దెబ్బతిన్న చెరువులను యుద్దప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి త్వరితగతిన పునరుద్దరిస్తామని రాష్ట్ర నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖా మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.అకాల వర్షాలతో రాష్ట్రం మొత్తం మీద అత్యధిక వర్ష పాతం నమోదు అయింది హుజుర్నగర్ నియోజకవర్గం లోనేనని ఆయన పేర్కొన్నారు. మఠంపల్లి మండల పరిధిలోని చౌటపల్లి,మఠంపల్లి మండల కేంద్రం,రఘునాథపాలెం, గుండ్లపల్లి,చెన్నాయిపాలెం గ్రామాలలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సుడి గాలి పర్యటన నిర్వహించారు.

చెరువులు,కాలువల మీద కాలి నడకన కలియ తిరుగుతూ రైతాంగాన్నీ ఓదారుస్తూ ప్రతి ఒక్కరికీ భరోసా ఇచ్చారు

మండలంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సుడిగాలి పర్యటన నిర్వహించారు.అనంతరం ఆయన మఠంపల్లి మండలం గుండ్లపల్లి వద్ద మీడియాతో మాట్లాడుతూ వర్షాలకు ముంపుకు గురయిన పంటపొలాలకు ఎకరాకు పదివేల రూపాయల నష్ట పరిహారం అందించనున్నట్లు ఆయన వెల్లడించారు.తాజాగా సంభవించిన వర్షపు ఉధృతికి పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లకు పది వేలు,పూర్తిగా దెబ్బతిన్న ఇండ్లకు ఇందిరమ్మ పథకంలో బాగంగా పక్కా గృహాలు నిర్మిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

అదేవిదంగా ఇదే బీభత్సానికి మరణించిన ఒక్కో పశువుకు 50 వేల చొప్పున నష్ట పరిహారం అందిస్తామన్నారు.

ప్రకృతి సృష్టించిన బీభత్సం ఇదని,నష్ట పోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఏ ఒక్కరూ మనోధైర్యం కోల్పోరాదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజలకు ఉద్బోధించారు.అక్కడ నుండి మఠంపల్లి మండల కేంద్ర పరిదిలో మామిల్లా చెరువును సందర్శించడానికి మంత్రి రాగ వర్షానికి ఆ రోడ్డు ప్రయాణానికి అనువుగా దారి లేకుండగ మఠంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదూరి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో ట్రాక్టర్ లను ఏర్పాటు చేయగా అట్టి ట్రాక్టర్ మీద మంత్రి ఉత్తమ్ పయనిస్తూ రైతులను నాయకులను ఉత్తేజ పరుస్తూ చెరువు దగ్గరకు వెళ్లి అలుగును కట్టకు గండి పడ్డ ప్రాంతాన్ని పరిశీలించి రైతులకు మత్స్య శాఖ కార్మికులకు భరోసా ఇచ్చారు.అక్కడ నుండి చేన్నాయి పాలెం వెళ్లి వరద ఉధృతి వల్ల కొట్టుకు పోయిన పంట పొలాలను బ్రిడ్జి మీద నుండి పరిశీలించి ఆర్డీఓ ను ఇట్టి విషయమై పూర్తి నివేదిక అందజేయాలని ఆదేశించారు.ఇట్టి కార్యక్రమంలో ఆర్డీఓ , తహసీల్దార్ ,సీఐ మండల పార్టీ అధ్యక్షులు భూక్యా మంజి నాయక్,ఆదూరి కిషోర్ రెడ్డి గుండా బ్రహ్మ రెడ్డి, బచ్చల కూరి బాబు సింగారపు సైదులు శ్రీను,కొండేటి రాం రెడ్డి తవిడ బోయిన నాగేశ్వర్ రావు యల్లారెడ్డి బాబునాయక్ మహేష్ గౌడ్ శౌరి, వెంకటేశ్వర్లు బుచ్చయ్య లక్ష్మి శక్రు భీముడు నర్సయ్య నాయకులు హనుమంత్ వివిధ శాఖల అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నాయకన్ గూడెం అంగన్వాడి సెంటర్ ను తనిఖీ చేసిన సూపర్వైజర్ ఉమా





ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలో వరద ఉధృతి ఎక్కువగా ఉండడంతో వరద ప్రభావిత ప్రాంతాల్లో అంగన్వాడీ టీచర్లు అప్రమత్తంగా ఉండి గర్భిణీ బాలింతలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారికి కావాల్సిన పౌష్టికాహారం మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలని సూపర్వైజర్ ఉమా అంగన్వాడి టీచర్లకు సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో వ్యాధులు ప్రబలకుండా ఉండడం కోసం తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక ఏఎన్ఎంలు హెల్త్ వర్కర్లు సూచించిన విదంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎటువంటి

అవసరం కలిగిన తమకు వెంటనే తెలియజేయాలని చిన్నపిల్లలకు గర్భిణీ స్త్రీలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని కోరారు

# నిరశ్రయులైన నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన మంత్రి ఉత్తమ్

దాతృత్వం సాటుకున్న సాగర్ సిమెంట్ యాజమాన్యం

రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ముందు జాగ్రత్తలతో వర్ష ప్రమాదం తప్పింది

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి







**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) సెప్టెంబర్ 03** రాష్ట్రంలో గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాల వల్ల రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఏమ్మెల్యే లు, ప్రజాప్రతినిధులు, అధికారుల ముందు జాగ్రత్తలతో క్షేత్ర స్థాయి పర్యటనలతో భారీ ప్రమాదం తప్పిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిఅన్నారు. మంగళవారం

వరదల వల్ల నిరాశ్రయులైన నిరుపేదలకి సాగర్ సిమెంట్స్ యాజమాన్యం దాతృత్వం చూపుతూ పక్షం రోజులకి సరిపడే నిత్యావసర సరుకులైన బియ్యం, పప్పు, ఆయిల్, కారం మొదలగు వాటిని మఠంపల్లి మండల కేంద్రం లోని ఎస్ సి కాలనిలో మంత్రి ఉత్తమ్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా సాగర్ సిమెంట్స్ యాజమాన్యం ను అభినందిస్తూ మాట్లాడుతూ మఠంపల్లి లోని బైపాస్ రోడ్డు లో చెరువు కట్ట తెగి నీరు ఇండ్లలోకి రావటం జరిగిందని వారందరికీ పదివేల రూపాయలు సహాయం అందజేస్తామని అలాగే రైలు కట్టకు ఖానాలు ఉండి ఉంటే ఇలా జరగకపోయేది అని ఒక్కసారి రైల్వే లైన్ కి ఖానాలు గురించి పరిశీలించాలని మంత్రి అధికారులకు సూచించారు.అంతకుముందు చౌటపల్లి గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ సింగారపు అరుణ సైదులు గారి ఇంటికి వెళ్ళి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.చౌటపల్లి – మేళ్లచెర్వు రోడ్డు లో తెగిన చౌటపల్లి చెరువు కట్టని , మునిగిన పంట పొలాలను పరిశీలించి త్వరగా కట్టని నిర్మిస్తామని నష్ట పోయిన ప్రతి ఎకరానికి పది వేలు ఇస్తామని రైతులకు భరోసానిచ్చారు. తదుపరి రఘునాథపాలెం గ్రామంలో బోటి మీదకు వెళ్లే బూరవాగు వద్ద పర్యటించి ఇండ్లలోకి నీరు వెళ్లిన వారికి పది వేలు, పశువులు మరణిస్తే యాభై వేలు, మేకలు గొర్రెలు మరణిస్తే ఐదు వేలు,ఇల్లులు కూలిన వారికి ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయటం జరిగుతుందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.వర్షాల వల్ల దెబ్బతిన్న కాలువలు, రోడ్లు, చెరువులు కి వెంటనే సహాయక చర్యలు చేపట్టి అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి తెలిపారు.అనంతరం గుండ్లపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పథకంను సందర్శించి పులిచింతల ముంపు ప్రాంతమైన గుండ్లపల్లికి ఎంత వరద వచ్చిన మునగకుండా ఎత్తులో పునరావాస కేంద్రం ఏర్పాటు చేశామని,రఘునాథపాలెం నుండి డబుల్ రోడ్డు వేశామని మంత్రి అన్నారు. గుండ్లపల్లి ఎత్తిపోతల పథకం నుండి ఎక్కువ మొత్తంలో నీరు ఎత్తిపోయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు.

దేశం లోని అన్ని రాష్ట్రాలకు డ్యామ్ ల పూడిక, భద్రత పై కేంద్ర ప్రభుత్వం నేషనల్ సేద్మెంటేషన్ మేనేజ్ మెంట్ పాలిసీ ని రూపొందించి పలు రాష్ట్రాలకు సూచనలు చేసిందని మన రాష్ట్రంలో కూడా అమలు చేయుటకు డ్యామ్ ల పూడికపై యన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి , జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి సబ్ క్యాబినెట్ ఏర్పాటు చేయటం జరిగిందని పది రోజులలో నివేదిక అందజేస్తామని తదుపరి క్యాబినెట్ మీటింగ్ లో ఆమోదించి డ్యామ్ లలో ఉన్న పూడికలను తీసివేసి పూర్తి స్థాయి లో నీరు నిల్వ చేసుకోవచ్చు అని మంత్రి అన్నారు. మఠంపల్లి –జానపాడ్ రోడ్డు లో వర్ధాపురం వద్ద పంట కాలువ వరద వల్ల తెగిన రోడ్డు ని పరిశీలించి ఇసుక మేటలను తొలగించి పంట నష్ట పరిహారం అందిస్తామని మంత్రి అన్నారు.అనంతరం చెన్నాయి పాలెం – అలింగాపురం రోడ్డు లో చెన్నాయి పాలెం బ్రిడ్జి వద్ద తెగిన రోడ్డు ని పరిశీలించారు. మునిగిన ప్రతి ఎకరానికి పది వేలు సహాయం అందిస్తామని రైతులు ధైర్యంగా ఉండాలని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ శ్రీనివాసులు, తహసీల్దార్ మంగ,ప్రజా ప్రతి నిధులు,ఇరిగేషన్ అధికారులు, ఆర్ అండ్ బి అదికారులు,సిబ్బంది, గ్రామాల ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# వరదలో ప్రజలు కోల్పోయిన అస్థి నష్టం వివరాలను సేకరించండి

## కలెక్టర్ ముజమ్మిల్



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం మున్నేరు వరద ముంపు ప్రాంతాలలో జరిగిన నష్టం వివరాలను అధికారులు పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ తెలిపారు. మంగళవారం ఖమ్మం నగర కార్పోరేషన్ కార్యాలయంలో మున్నేరు వరదలో ప్రజలు కోల్పోయిన అస్థి నష్టం వివరాలను సేకరించడం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక అధికారులు, సిబ్బందితో జిల్లా కలెక్టర్ ముజ్మమిల్ ఖాన్ మ మున్సిపల్ కమిషనర్ అభిషేక్ ఆగస్త్యతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్నేరు వరద ప్రవాహం ఏ ఏ ప్రాంతాలలో ముంపు గురియైన వివరాలు, ఎంతమేరకు నష్టం వాట్లింది సర్వే చేయడం కోసం మొత్తం 14 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. వరద ప్రాంతాల్లో నీరు ఎక్కడ వరకు వచ్చింది ఎంత శాతం నష్టం జరిగింది అనేది ఈ సర్వేలో అంచనా తెలుస్తుంది అన్నారు. అవకతవకలు లేకుండా స్పష్టంగా అధికారులు సర్వే చేయాలని కలెక్టర్ సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఇళ్లు, ఇళ్లు తిరుగుతూ పూర్తి స్థాయిలో వివరాలు సేకరించాలని చెప్పారు. ఏలాంటి ఒత్తిడి లకు తావుఇవ్వకుండా భాదితుల సమాచారం తీసుకొవాలని తెలిపారు. నిబద్ధత తో పని చేసి ఏ ఒక ఇళ్లు తప్పకుండా తిరుగుతూ నష్టం అంచనాలను పొందుపర్చాలని వివరించారు. సర్వే లో తప్పనిసరిగా నష్టం జరిగిన ఇంటి పోటోను గుర్తింపు గా అధికారులు తీసుకోవాలని చెప్పారు.

ఈ సమావేశం లో జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్, అధికారులు, తదితరులు ఉన్నారు.

# అకాల వర్షాలతో ముంపుకు గురైన ప్రాంతాలను సందర్శించిన మంత్రి ఉత్తమ్



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య సెప్టెంబర్ 03**

హుజుర్నగర్ పట్టణంలోని దద్దనాల చెరువు,బురుగ్గడ్డ గ్రామంలోనీ నల్లచేరువును మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రకృతి సృష్టించిన బీభత్సానికి కొట్టుక పోయిన బురుగ్గడ్డ నల్లచెరువును ఆసాంతం పరిశీలించారు

చెరువుకింద పొలాలు ఇసుక మెటలతో, రాళ్లు రప్పలతో, మట్టి దిబ్బలతో నిండిపోయిన అంశంపై నష్టం తాలూకు వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారుహుజుర్నగర్ పురపాలక సంఘం పరిధిలోని శివాలయం వీధి, వెంకటేశ్వరస్వామి దేవాలయం సమీపంలో వర్షాలకు కొట్టుకు పోయిన రహదారులు,డ్రైనేజీ లను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపరిశీలించారు. ఇట్టి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు.